
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 22, డిసెంబర్ 2025 | 16 పేజీలు




## కూర్మావతారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నేడు వరహావతారంలో రామయ్య దర్శనం




# నేడు కొలువుదీరనున్న.. నూతన పాలకవర్గం

ముస్తాబైన గ్రామపంచాయతీల భవనాలు

నేడు మొదటి సమావేశం నిర్వహపర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నేడు గ్రామపంచాయతీల నూతన పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేయనున్నాయి. రెండు సంవత్సరాల పాటు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామ పంచాయతీలకు ప్రభుత్వము ఎన్నికలను నిర్వహించగా కొత్త పాలకవర్గాలు ఎన్నికయ్యాయి. నేడు నూతన పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత మొదటి సమావేశం నిర్వహిస్తారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచులు ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈనెల 18 వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో విజయోత్సవ సంబరాలు నిర్వహించలేదు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ర్యాలీలు, సభలు, బాణాసంచా కాల్చడం నిలిపివేశారు. నేడు ప్రమాణ స్వీకారం సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు ఊరేగింపులు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

అంతేకాకుండా గ్రామపంచాయతీ భవనాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రంగులు వేశారు. మైనర్ మరమ్మతులు ఉండడంతో చేయించారు. రంగులు వేయడంతో గ్రామపంచాయతీల భవనాలు ఆకర్షణీయంగా తయారయ్యాయి. కొన్నిచోట్ల నూతన గ్రామపంచాయతీ భవనాలను నిర్మించి ప్రారంభించారు. నూతన భవనాలలో కొత్త సర్పంచులు కొలువుదీరనున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీలకు పక్కా, కొత్త భవనాలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేసింది. దీంతో నిర్మాణ పనులు చేపట్టి ప్రారంభోత్సవం చేశారు. సదరు కొత్త భవనాల్లో నూతన సర్పంచులు

2వ పేజీలో...




2వ పేజీలో...

# హత్య కేసులో నిందితుల పట్టివేత

8 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మిగిలిన నిందితుల కోసం గాలింపు వివరాలు వెల్లడించిన ఏఎస్పీ విక్రాంత్

భద్రాచలం ప్రభాతవార్త : ఈనెల 17వ తేదీన సాయంత్రం భద్రాచలంలోని చర్ల రోడ్ తిరుమల వైన్స్ షాప్ దగ్గరలో కొందరు వ్యక్తులు సజ్జ రవి అనే వ్యక్తిని హత్య చేసిన విషయం విధితమే. ఈ తరుణంలో భద్రాచలం పోలీసులు బృందాలుగా విడిపోయి హత్యలో పాలుపంచుకున్న వారిని పట్టుకున్నారు. ప్రధాన నిందితులు పంగి శివ, బోయిన దుర్గాప్రసాద్, జలకం నాగరాజు అదుపులోకి తీసుకొని భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు కేసు నమోదు చేసినట్లు భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ తెలియజేశారు.




## అపజయాలను గుణపాఠంగా మల్చుకొని విజయాలకు సోపానంగా ఎదగాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

విజయవంతంగా ముగిసిన సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ ఎగ్జిబిషన్

విజేతలకు ప్రశంస పత్రాలు అందించిన కలెక్టర్

ఖమ్మం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:




## క్రీడాకారుల విజయాలు జిల్లాకు గర్వకారణం

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

పాల్వంచ టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: క్రీడాకారులు సాధించిన పథకాలు విజయాలు జిల్లాకు



## కొలువుదీరనున్న పాలకవర్గాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను చేపట్టనున్నారు.

విద్య, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార తదితర రంగాలలో రాణిస్తూ ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తున్న మహిళలు రాజకీయ రంగంలో కూడా రాణిస్తూ తమదైన ముద్ర వేసుకుంటున్నారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు పురుషులతో పాటు సమానంగా వివిధ రంగాలలో పోటీ పడుతున్నారు. పాలకులు కూడా మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నారు. స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి పొదుపు పాటిస్తూ ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను వినియోగించుకుంటూ ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు. కుటుంబాలను పోషించుకుంటున్నారు. మధ్యాహ్న భోజనం పథక నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే బాధ్యత కూడా మహిళలకు అప్పగించారు. అంగన్వాడి కేంద్రాలను నిర్వహించే బాధ్యత కూడా మహిళలకు ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు ఎక్కువ శాతం వినియోగించుకుంది మహిళలే. ప్రభుత్వం కూడా మహిళలకు వివిధ రంగాలలో పెద్దపీట వేస్తుంది. పెట్రోల్ బంకులు కూడా మహిళలకు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇక ఒకవైపు కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ మరోవైపు సర్పంచులుగా ఎన్నికైన మహిళలు గ్రామ అభివృద్ధిలో కూడా ప్రధాన భూమిక వహించనున్నారు. కాగా నేడు ప్రమాణస్వీకారం అనంతరం నూతన పాలకవర్గాలను పలువురు సన్మానించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రమాణ స్వీకారోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడంతోపాటు సన్మాన కార్యక్రమాలు కూడా చేయనున్నారు. మొదటి సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ లు గ్రామాభివృద్ధికి సంబంధించి మాట్లాడుతారు.

మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులు ఈ ప్రమాణ స్వీకారోత్స వ కార్య క్రమంలో పాల్గొననున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పనులు అంతగా ముందుకు సాగలేదు. నిధుల కొరతతో పెండింగ్లో ఉన్నాయి. నూతన పాలకవర్గాలకు సమస్యలు సవాలుగా మారనున్నాయి. ప్రజలు ఎంతో నమ్మకంతో విశ్వాసంతో గెలిపించిన నేపథ్యంలో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతా యుతంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాల్సిన బాధ్యత నూతన పాలకవర్గాలపై ఉంది. ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు నూతన పాలకవర్గాలు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి.

## నేటి జిల్లా ప్రజావాణి తాత్కాలికంగా రద్దు

**-జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వరదలు, పరిశ్రమల్లో సంభవించే ప్రమాదాల వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో పాల్గొంటున్న నేపథ్యంలో నేడు సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా విపత్తు నిర్వహణపై అవగాహన, సమన్వయం పెంపొందించేందుకు ఈ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములవ్వడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

# కూర్మావతారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు రెండవ శ్రీమహావిష్ణువు దశావతారాలల్లోని రెండవ అవతారమైన కూర్మావతారంలో ఆదివారం భక్తులకు ఆశీర్వదించారు. మొదటగా దర్శనమిచ్చి అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే. దామోదర్ రావు దంపతులు కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు



కూర్మావతార విశిష్టతను వివరించారు. “దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే పామును తాడుగా చేసుకుని, అమృతానికై క్షీర సాగరాన్ని చిలుకుతున్న సమయంలో ఏ ఆధారం లేక మందరగిరి మునిగిపోగా, దేవతలు, రాక్షసుల ప్రార్థనపై శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకుని పైకెత్తి సహాయపడ్డాడని, ఈ అవతారాన్ని దర్శించుట వలన శనిగ్రహ సంబంధమైన దోషాలు తొలగుతాయని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు. మిథిలా స్టేడియం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**నేడు వరాహావతారం :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు సోమవారం శ్రీమహావిష్ణువు అవతారాలలో మూడవ అవతారమైన వరాహావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రజా సృష్టి చేద్దామనుకున్న స్వాయంభువుని, బ్రహ్మాదుల మొర విన్న నారాయణుడు నీటిలో మునిగి ఉన్న భూమిని పైకి తీయడానికి వరాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకెత్తాడు. ఈ కార్యంలో ఆటంకం కలిగించిన కంటకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడిని సంహరించి భూమిని రక్షించాడు. రాహుగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని చూడడం వలన ఆ బాధల నుంచి విముక్తులవుతారని వేదపండితుల ఉవాచ.

## స్పార్క్ టెక్నో పాఠశాల విద్యార్థులు కరాటేలో గోల్డ్ మెడల్

దుగ్గొండి, డిసెంబర్ 21, ప్రభాతవార్త



కరాటే తో ఆత్మస్థైర్యాన్ని పెంపొంది స్తుందని పాఠశాల చైర్మన్ పోతరాజు రవి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విద్యార్థులను ఘనంగా సన్మానం చేశారు. హనుమకొండలో గిరిజన భవన్ లో ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన స్పార్క్ టెక్నో పాఠశాల విద్యార్థులు కరాటాలోని జూనియర్ కటాస్ విభాగాల్లో అ ఖిల్, ప్రణవ్, కార్తికేయ విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. అమూల్య, విక్రం సిల్వర్ మెడల్స్ ను సాధించారు. సీనియర్ కటాస్ విభాగంలో అరవింద్, సాయి, శివ, సహస్ర బ్లాక్ బెల్ట్ లో కృషిక్ గోల్డ్ మెడల్, పవన్ తేజ సిల్వర్ మెడల్స్ ను సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో ఆడితే అనుకున్న గమ్యం చేరవచ్చు అన్నారు. క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ పోతరాజు అనిత, కరాటే మాస్టర్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకంలో గాంధీ పేరును తొలగించడం బాధాకరం

**-ఎం.పి బలరాంనాయక్**

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్21, ప్రభాతవార్త:

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మహాత్మగాంధీ పేరును తొలగించడం బాధాకరమని మహబూబాబాద్ ఎం.పి పోరిక బలరాంనాయక్ అన్నారు. దీనికి నిరసనగా ఏఐసిసి పిలుపు మేరకు ఆదివారం స్థానిక గాంధీపార్కులో ఉన్న గాంధీజీ విగ్రహం ఎదుట నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం.పి మాట్లాడుతూ దేశంలో వలసలను నిరోధించడానికి బడుగు, బలహీన వర్గాల కోసం సంవత్సరంలో వంద రోజుల పాటు ఉపాధి కల్పించే విధంగా నాటి కాంగ్రెస్ పార్టీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టి 90శాతం నిధులు కేంద్రప్రభుత్వం ఇవ్వగా నేటి బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. తక్షణమే యాదావిధిగా గాంధీ పేరును చేర్చి స్వతంత్ర్య సమరయోధులకు తగిన గౌరవం ఇవ్వాలని లేనియెడల కేంద్రప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకటనాయక్, హెచ్.వెంకటేశ్వర్లు, రాజు, ఖలీల్, రవినాయక్, ఎడ్ల రమేష్, యాదవరెడ్డి, శంకర్నాయక్, గుట్టయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో నిందితుల పట్టివేత

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆదివారం ఏఎస్పీ కార్యాలయంలో ముద్దాయిలను పాత్రికేయుల ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.... ఈ హత్యలు పాలుపంచుకున్న ప్రధాన నిందితులు పంగి శివ, బోయిన దుర్గాప్రసాద్, జలకం నాగరాజు లతోపాటు బొడ్డు అఖిల్ అలియాస్ అఖిల్ రాజ్, లంకపల్లి వెంకటేష్, ముత్యాల జయరాం, రిక్క వీర శంకర్ రెడ్డి అలియాస్ రిక్కా శివ మరియు గుండు శివ, కాపుల శివ అలియాస్ శివప్రసాద్, కాపుల కృష్ణ లను అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. అదేవిధంగా హత్యలు పాలుపంచుకొని అగాంత ప్రాంతాలలో తలదాచుకున్న వారిని త్వరలోనే పట్టుకుంటామని, ఇప్పటికే పోలీసు బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. సమావేశంలో పట్టణ సీఐ నాగరాజు, ఎస్సైలు సతీష్, శ్యాం ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, డిసెంబర్ 21, ప్రభాతవార్త



మండలంలోని నారాయణ తండా గ్రామానికి చెందిన లింగంపల్లి జంపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ అజ్మీర నిర్మల వంశీ పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబానికి రూపాయలు ఐదువేలు, 50 కేజీల బియ్యం అందజేసి మనోధైర్యం కల్పించారు. పరామర్శలో అజ్మీర మంజు నాయక్, బానోతు ప్రేమ్చంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇల్లు ఒక గ్రంథాలయం కావాలి: డాక్టర్ మురళీకృష్ణ

వైరా టౌన్ డిసెంబర్ 21 (ప్రభాతవార్త)

సమాజంలో మార్పు తీసుకురావడానికి పుస్తక పఠనం ఒక శక్తివంతమైన ఆయుధమని ప్రతి ఇల్లు ఒక గ్రంథాలయంగా మారాలని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ ఆకాంక్షించారు. వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మహిళ కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత జన్మదిన వేడుకలు ఆదివారం వైరాలో ఘనంగా శాఖ గ్రంథాలయంలో నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా వరసిద్ధి వినాయక మందిరంలో గోవులకు తౌడును 12 వార్డులో ఉన్న అంగనవాడి కేంద్రంలో పిల్లలకి ఆట వస్తువులను శాఖ గ్రంథాలయంలో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు రీడింగ్ ప్యాడ్స్ ను ఈ సందర్భంగా అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత అధునాతన సాంకేతికత సోషల్ మీడియా యుగంలో ప్రస్తుత విద్య వ్యవస్థ కేవలం మార్కులు ర్యాంకులు చుట్టూనే తిరుగుతుందని ఇది మనిషిని సంస్కరించలేక పోతుందని ఆయన



ఆవేదన వ్యక్తం చేశారు. నాటితరం ఆలోచన విధానం విలువలు నేడు కల్తీ కేవలం ఉద్యోగం సంపాదన ధోరణిలో పడి మానవ జన్మ సార్ధకతను మరిచిపోతున్నారని మురళీకృష్ణ తెలిపారు. మరల పాతకాలపు సంస్కారం మళ్లీ రావాలంటే గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు పుస్తకాలు చదవవలసిన వలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఇచ్చే సంతృప్తి తాత్కాలికమైనదని పుస్తకాల ద్వారా లభించే జ్ఞానం మాత్రమే శాశ్వతం అని పేర్కొన్నారు. మాదినేనిసునీత తమ పుట్టినరోజున వివిధ సేవా కార్యక్రమాలు చేయటం సమాజానికి ఉపయోగపడే విధంగా గ్రంథాలయానికి చదువుకు అవసరమైన రీడింగ్ ప్యాడ్స్ ను విరాళంగా అందించిన సేవా కార్యక్రమం ఎంతో అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించి జ్ఞాన వికాసానికి బలమైన పునాదిని వేస్తాయని మీ సేవా భావం సామజిక బాధ్యత మరెందరుకు ఆదర్శంగా నిలవాలని మీ జీవితం ఎల్లప్పుడూ ఆరోగ్యం ఆనందం విజయాలతో నిండిపోవాలని తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సభ్యులందరు సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం సునీత మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ సభ్యులు గజ్జల కృష్ణమూర్తి, నూకల ప్రసాదరావు నూకల శ్రీనివాసరావు కొల్లా రాంబాబు, మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మీనారాయణ, మాదినేని లక్ష్మణరావు పుప్పాల అనంతరామయ్య, సరిపుడి రాము, గ్రంథ పాలకులు రోహిత్ పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫారంలోని కాపర్ తీగ చోరీ

**విద్యుత్ అంతరాయంతో రైతుల ఆందోళన.**

**ప్రజల సహకారంతోనే కాపర్ చోరీని ఆపగలం.ఏఈ**

పినపాక, ప్రభాత వార్త, డిసెంబర్ 21.

మండల పరిధిలోని పలు ప్రాంతాలలో రైతుల పొలాలలో అమర్చిన విద్యుత్ ట్రాన్స్ఫరలలోని కాపర్ తీగను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించడం జరిగింది. రైతులు ఉదయాన్నే పొలం వద్దకు వెళ్లే సరికి ట్రాన్స్ఫారం పగలగొట్టి అందులోని విలువైన కాపర్ తీగను దొంగలు ఎత్తుకెల్లడం జరుగుతుంది. దొంగలు పగలంతా ఎక్కడెక్కడ ట్రాన్స్ఫార్మర్లను దొంగలించడానికి అనుకూలంగా ఉంటుందో ముందుగానే పసిగట్టి రాత్రి సమయంలో వాళ్ల పనిని సులువుగా కానిచ్చేస్తున్నారు. ట్రాన్స్ఫార్మను ధ్వంసం చేసిన ఘటనను రైతులు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలపడంతో స్పందించిన స్థానిక ఇ బయ్యారం అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ వేణుగోపాల్, డివిజనల్ ఇంజనీర్ జీవన్ కుమార్, ఉన్నత అధికారులు సైతం మండల





పరిధిలో ట్రాన్స్ఫారం దొంగలించిన ప్రదేశానికి చేరుకొని విచారణ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానికంగా ఉండే రైతులు గుర్తు తెలియని వ్యక్తులుగాని, అపరిచిత వ్యక్తులు గాని తమ పొలాల వెంట, ట్రాన్స్ఫర్ ల చుట్టుపక్కల కనిపించినట్లయితే పోలీస్ శాఖ వారికి గానీ విద్యుత్ శాఖ సిబ్బందికి గాని వెంటనే సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా స్థానిక పోలీస్ శాఖ వారు ట్రాన్స్ఫార్మర్ల దొంగలను చేదించే క్రమంలో పాత నేరస్తులను విచారించడం తనిఖీలు చేపట్టాలని బాధిత రైతులు కోరుతున్నారు. విద్యుత్ ట్రాన్స్ఫారాలు ధ్వంసం చేయడం వలన రైతులకు విద్యుత్ సరఫరా అంతరాయం జరగటమే కాకుండా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. రైతులు సైతం తమ పొలాల వద్ద అపరిచిత వ్యక్తుల సంచారంపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని ఏ ఈ వేణుగోపాల్ కోరారు. రైతులకు విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం కలగకుండా తమ సిబ్బంది ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. మారుమూల ప్రాంతాలలో, పొలాలలో ఉన్న ట్రాన్స్ఫర్లను లక్ష్యంగా చేసుకొని దొంగలు కాపరు వైర్ దొంగతనం చేయడం జరుగుతుందని అన్నారు. దొంగతనాలు అరికట్టే నేపథ్యంలో స్థానిక ప్రజల రైతుల సహకారం అవసరమని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# జెండాలన్నీ రెపరెపలు

**ఎన్నికల్లో ఓడిన జెండా ఏది..?**

**విజయోత్సవ సభలో ఆసక్తికర సంఘటన..**

తల్లాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో సర్పంచ్‌తో పాటు 9 మంది వార్డు సభ్యులను అభినందించడం కోసం ఆదివారం అంకమ్మ ఆలయంలో సభ నిర్వహించారు. ప్రధాన రోడ్డు నుంచి అంకమ్మ దేవాలయం వరకు గెలిచిన అభ్యర్థులు మాజీ ఎంపిటిసి వాహనంపై ఉండగా ఆ వాహనానికి బిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, జనసేన జెండాలు అమర్చగా రెపరెపలాడగా వారికి ముందు మహిళలు కోలాటాలు ఆడుకుంటూ ఆకర్షణగా నిలవగా



మధ్యలో పోట్రు ప్రవీణ్ ఫొటో ఉన్న జెండా కూడా రెపరెపలాడగా గెలిచిన అభ్యర్థులు ఎవరిపై గెలిచారనే సందేహాలు వ్యక్తమౌతున్నాయి. గ్రామ పంచాయితీలో 14 వార్డులుండగా, బీఆర్ఎస్, సిపిఎం, టిడిపిలు కాంగ్రెస్ పార్టీను ఢీకున్నాయి. అయితే ఈ ఫ్రంట్‌కు 9 వార్డులు దక్కగా కాంగ్రెస్‌కు 5 వార్డులు దక్కాయి. విచిత్రమేమిటంటే రాజకీయాల్లో మండలంలో వ్యూహకర్తగా ఉన్న కొమ్మినేని వెంకటేశ్వర్లు ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌ను విభేదించి బీఆర్ఎస్‌తో పొత్తుపెట్టుకోగా కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేస్తూ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్ పేరున ప్రకటన విడుదల చేశారు. అయితే కొమ్మినేని వెంకటేశ్వర్లు వార్డు సభ్యుడిగా విజయం సాధించగా ఉప సర్పంచ్‌గా ఎన్నిక కాగా ఆయన మాత్రం మెడలో కాంగ్రెస్ కండువాను కార్యక్రమం అయ్యేంత వరకు తొలగించలేదు. ఏది ఏమైనా అన్నారుగూడెంలో నాలుగు దశాబ్దాల నుండి జరిగిన, జరుగుతున్న సంఘటనలు రాజకీయాలపై అవగాహన ఉన్నవారందరికీ వింతగానే అనిపించడమే గాక ఒక్కోసారి విస్మయానికి గురిచేస్తుందని చెప్పవచ్చు.

## నేరాలు-దారుణాలు

# లక్ష్మీపురం సర్పంచ్‌కు సన్మానం



తల్లాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మండల పరిధిలోని లక్ష్మీపురంకు చెందిన నూతన సర్పంచ్ ఇనపనూరి అచ్చమ్మ, ఉప సర్పంచ్ బండి బాల శౌరిను కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభతో పాటు ర్యాలీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా నాయకులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కటికి కిరణ్‌కుమార్, నాయకులు చింటు, ముత్తారెడ్డి, ఈలప్రోలు నాగార్జున పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో విజయోత్సవ సభ

## తరలివచ్చిన కార్యకర్తలు



తల్లాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

అన్నారుగూడెం గ్రామంలో గెలిచిన పాలకవర్గాన్ని అభినందించడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమాన్ని మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ఏర్పాటు చేయగా తల్లాడ, అన్నారుగూడెం, బాలపేట సర్పంచ్‌లతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఒక విధంగా రాబోయే ఎంపిటిసిల ఎన్నికలకు బలప్రదర్శనగానే సమీకరణ కార్యక్రమం రూపొందించడం జరిగిందని ఓ నాయకుడు ప్రభాతవార్తతో వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గొడ్ల ప్రభాకరరావు, పెరిక నాగేశ్వరరావు, పులి వెంకట నర్సయ్య, దొడ్డా చిన్న శ్రీను, మారెళ్ళ దేవేందర్, దొడ్డా ఇందిర, ముచ్చింతల వెంకటి, పొన్నం కృష్ణయ్య, ఆపద వెంకట రామారావు, గోవిందు శ్రీనివాసరావు, రామనాథం, గొడ్ల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి ఉప సర్పంచ్.. కూతురు వార్డు మెంబర్

తల్లాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త





గ్రామపంచాయితీ ఎన్నికలకు సంబంధించి తండ్రి ఉప సర్పంచ్‌గా ఎన్నిక కాగా, కుమార్తె వార్డు సభ్యురాలిగా ఎన్నికైంది. నూతనకల్‌కు చెందిన తెనాలి సత్యం నూతనకల్ పంచాయితీ ఉప సర్పంచ్‌గా ఎన్నిక కాగా, ఆయన కుమార్తె రేగళ్ళ దివ్య, రామచంద్రాపురం పంచాయితీ వారునడ సభ్యురాలిగా విజయం సాధించగా ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నుండే విజయం సాధించడం గమనార్హం.

# అప్పుల బాధతో రైతు ఆత్మహ త్య

కారేపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

వ్యవసాయ పెట్టుబడుల కోసం చేసిన రుణాలు అధికం కావడంతో రైతు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన భల్లునగర్ తండా గ్రామానికి చెందిన రైతు గుగులోతు నంద్యా(54) అప్పుల బాధలతో శుక్రవారం పురుగుల మందు సేవించాడు. కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ప్రవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని అప్పులు తీర్చలేని స్థితిలో మనోవేదనకు గురై నంద్యా పురుగుల మందు సేవించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు.

# భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి
- ప్రధాన కార్యదర్శిగా ఎస్వి కిషోర్
- ట్రెజరర్‌గా సానికొమ్ము చైతన్య



భద్రాచలం టౌన్, ప్రభాతవార్త : భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఆదివారం భద్రాచలంలోని స్థానిక రెడ్డి భవనం నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్ అధ్యక్షతన ఎన్నికల నిర్వహణ కమిటీ అబ్రహం, మునికేశవ్ లు సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అందరూ అధ్యక్షులు అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి (జ్యోతి కాన్వెంట్ హై స్కూల్ భద్రాచలం) ,ఎస్ వి కిషోర్ (దివ్య హైస్కూల్ భద్రాచలం),ట్రెజరర్ గా సాని కొమ్ము చైతన్య (ప్రగతి విద్యానికేతన్ సారపాక) లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాగంటి ప్రసాద్ బాబు ( ఎల్ ఎఫ్ స్కూల్ భద్రాచలం), ముఖ్య సలహాదారుగా పలివెల రవికుమార్ ( శ్రీ కోమల హైస్కూల్ భద్రాచలం) ఉపాధ్యక్షులుగా బి నాగేశ్వరరావు ( బ్రిలియంట్ హై స్కూల్ సారపాక), ఎం శశిధర్ రెడ్డి (ఎమ్మెస్సార్ పబ్లిక్ స్కూల్ సారపాక), ఆర్ గౌరీ శంకర్ ( శాంతినికేతన్ చర్ల), జాయింట్ సెక్రటరీగా ఆశిక్ లైక్ పాషా(న్యూ సెంచరీ హై స్కూల్ బూర్గంపాడు), జయ మనికంఠ( గౌతమ్ మోడల్ స్కూల్ భద్రాచలం) కార్యవర్గ సభ్యులుగా పి సురేష్ (సమత స్కూల్ భద్రాచలం), లిఖిత (సరస్వతీ విద్యాలయం తేగడ) లుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్స్ గొడపర్తి రాంబాబు, కోటిరెడ్డి, శ్రీనివాస్,గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలి

- ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి

భద్రాచలం క్రైం, ప్రభాతవార్త :



వాహనచోదకులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమాన్ని పట్టణంలోని పలు కూడళ్లలో భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై తిరుపతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. డ్రైవర్లు రోడ్డు మీద తమ వాహనాలను వ్యతిరేక దిశలో నడిపి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.వాహనాన్ని నడిపే డ్రైవర్లు కంటి చూపుపై అశ్రద్ధ చూపవద్దని దగ్గర చూపు, దూరపు చూపు లోపాలు ఉంటే కంటి వైద్యులనుసంప్రదించాలని కోరారు. డ్రైవర్లకు కంటి చూపు బాగా ఉంటేనే ప్రయాణికులను వారిగమ్యాలకు సురక్షి తంగా చేర్చి, మీరు కూడా మీ కుటుంబాన్ని కలుసుకుని సంతోషంగా ఉంటారని తెలిపారు. డ్రైవర్లు సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని వారు డ్రంక్ అండ్ డ్రైవ్లో దొరికితే శిక్ష తప్పదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం 20 నుండి 30 సంవత్సరాల లోపు వారే అధిక శాతం మృతువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపితే చట్టరీత్యా శిక్షణ తప్పవని హెచ్చరించారు. నిరంతరం జాతీయ రహదారిపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం, అతివేగం తగదని, వాహనాలు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరాలన్నారు. బైక్ పై వెళ్ళేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్, అదేవిధంగా కారు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పక ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సై శంకర్ , ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం కలిసికట్టుగా పనిచెయ్యాలి

- ఎస్.ఎన్ పురంలో చేరికలు
- చర్లలో విజయోత్సవ ర్యాలీ
- అటవిశాఖ అభివృద్ధి చైర్మన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి లక్ష్మీప్రసన్న



చర్ల,డిసెంబరు21,( ప్రభాతవార్త ): కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచెయ్యాలని పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు వార్డు సభ్యులు గ్రామ పంచాయతీల ఉన్నతికి కృషిచెయ్యాలని త్వరలో జరిగే జడ్ పిటీసి ఎంపిటీసి ఎన్నికల్లో మరిన్ని సీట్లు సాదించాలని అటవిశాఖ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు.పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు ఆదివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ముఖ్య అతిథిలుగా విచ్చేసి వారు ప్రసంగించారు.ముందుగా సత్యనారాయణపురంలో 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లారు.ఎన్నికల్లో విజయం సాధించిన వారికి అభినందలు తెలియజేసారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషిచెయ్యాలని ఎటువంటి వర్గపోరుకు ఆస్కారం ఇవ్వవద్దని అన్నారు.పంచాయతీ ఎన్నకల్లో ఎలా విజయం సాదించారో త్వరలో జరగబోయే ఎంపిటిసి జడ్పిటీసి ఎన్నికల్లో విజయం సాదించాలని కోరారు.ఈ ర్యాలీ మండల కేంద్రంలోని అన్నీ ప్రధాన వీదుల్లో ఘనంగా సాగింది.అధిక సంఖ్యలో పార్టీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపు, ఓటములు సహజం

- నిస్సహాయ చెందకుండా గెలుపు కొరకు సాధన చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



భద్రాచలం,ప్రభాతవార్త : క్రీడలలో గెలుపోటములు సహజమని ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహపడకుండా పట్టుదలతో ఆడి గెలిచే అంతవరకు ప్రయత్నం చేస్తే తప్పనిసరిగా విజయం వరిస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్రీడాకారులకు సూచించారు.ఆదివారం భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో భద్రాచలం ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో మూడోసారి నిర్వహిస్తున్న 7ఎసైడ్ స్టేట్ లెవెల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల్లో రాణిస్తూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవాలని సూచించారు. క్రీడాకారుడు బరిలో దిగేటప్పుడు గెలుస్తామనే ధీమాతో జట్టును సక్రమమైన పద్ధతిలో సలహాలు సూచనలు ఇచ్చుకుంటూ ఆట ఆడితే తప్పనిసరిగా విజయం సాధించవచ్చు అని, గెలిచిన జట్టు ఓడిన జట్టుకు ప్రశంసించి గెలవడానికి ప్రయత్నించాలని హితబోధ చేయాలని అన్నారు. అలాగే ఫుట్బాల్ క్రీడ మాత్రమే కాకుండా అన్ని క్రీడలలో మక్కువ పెంచుకొని ప్రతిరోజు క్రమం తప్పకుండా సాధన చేయాలని అన్నారు.భద్రాచలంలోని ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో ఫుట్బాల్ క్రీడలలో సాధన చేయడానికి మరియు జూనియర్ కళాశాల మైదానంలో ప్రత్యేకంగా క్రీడలకు సంబంధించిన స్టేజి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నిర్మాణానికి కృషి చేస్తానని, ఈనెల 26 న జరిగే జిల్లా స్థాయి క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని అలాగే ఫుట్బాల్ క్రీడలు ప్రాచుర్యంలో రావడానికి భద్రాచలం క్లబ్ సభ్యులు యువకులను గుర్తించి వారికి ప్రతిరోజు ఫుట్బాల్ క్రీడలు ఆడిపించాలని అన్నారు. అనంతరం అండర్ 14 అశ్వాపురం ఫుట్బాల్ క్రీడలు ప్రారంభించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు.అనంతరం క్రీడాకారులకు ఫుట్బాల్ క్రీడా పరికరాల చెట్లను మరియు క్రీడా దుస్తులను అందించారు.ఈ కార్యక్రమంలో చందు, సలీం, మన్మధ, రాజు,జీవీ రామిరెడ్డి,జీఎస్ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్‌కు విరాళం

- విరాళం అందజేసిన డా.కమలా రాజశేఖర్



భద్రాచలం టౌన్, ప్రభాతవార్త : ఆదివారం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ మహాసభ నిర్వహణ కొరకు చిన్న పిల్లల ప్రముఖ వైద్యులు డా.కమలా రాజశేఖర్ రూ. 5 వేలను ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్. వి. ప్రసాద్,కోశాధికారి డి.కృష్ణమూర్తి,గౌరవ అధ్యక్షుడు చంద్ర సుబ్బయ్య చౌదరిలకు అందజేశారు. అదేవిధంగా పెన్షనర్ల మహాసభ దిగ్విజయంగా జరిగినందుకు డా. కమల రాజశేఖర్ అభినందించారు. ఈ సందర్భంగా పెన్షనర్లు ధన్యవాదాలు తెలియజేశారు.

## చిన్న అరుణాచల దేవస్థానం వ్యవస్థాపకుడి ఔదార్యం

- మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు చలి దుస్తులు వితరణ



దుమ్ముగూడెం ప్రభాతవార్త దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం వ్యవస్థాపకుడు శివ నాగ స్వామి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. చలి తీవ్రతను తట్టుకోలేని అడవి బిడ్డలకు అండగా నిలిచారు. వివరాలలోకి వెళితే... అతి మారుమూల గ్రామమైన చతిస్గఢ్ రాష్ట్రంలోని తుంగపాడు అనే కొండ గ్రామంలో 30 కుటుంబాలకు, 25 మంది చిన్న పిల్లలకు వేసవి దుస్తులైన రగ్గులు, మంకీ క్యాప్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవా, అరుణ, సేవాగణం భార్గవ్ కృష్ణ లు పాల్గొని తమ సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా శివ నాగ స్వామి మాట్లాడుతూ... ఆర్థిక సహాయం చేసిన భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఫిట్‌నెస్‌కు సైక్లింగ్ ఉత్తమ మార్గం..

**- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి**

కొత్తగూడెం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అమలవుతున్న ఫిట్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో "ఫిట్ ఇండియా - సన్‌డే సైక్లింగ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కొత్తగూడెం పట్టణంలో సన్‌డే సైక్లింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా విజయవంతం చేశారని అన్నారు. సైక్లింగ్ వంటి శారీరక వ్యాయామాల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ప్రజల్లో ఫిట్‌నెస్‌పై




అవగాహన పెంపొందించడం, అలాగే ఫిట్ ఇండియా మిషన్‌లో భాగంగా సైక్లింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరేష్, సైక్లింగ్ అసోసియేషన్ సెక్రటరీ బీవీజీ కృష్ణ, నాగేశ్వర్ రావు, ఉదయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు కవిత, శైలజ, కాంచనపల్లి స్పోర్ట్స్ స్కూల్ హెడ్‌మాస్టర్, తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## అవగాహనతో కమ్యూనిస్టులు ముందుకు సాగాలి..

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి**

జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 21:

భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్లు పూర్తయిన సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన లోటుపాటులను అవగాహన చేసుకుని ముందుకు సాగాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమం, గుణపాఠాలు, కర్తవ్యాలు అనే అంశంపై జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు అధ్యక్షతన జిల్లా స్థాయి అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. దేశంలో కష్టజీవుల, శ్రామికుల, పీడితుల కోసం, సోషలిజం స్థాపించడంకోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భవించి వందేళ్ళయ్యిందని అన్నారు. నూరేళ్ళ కమ్యూనిస్టు పార్టీ చరిత్ర ఎంతో ఉజ్వలమైనదని, సమరశీలమైనదని కొనియాడారు. స్వాతంత్ర్యోద్యమంలో సైతం చురుకైన మిలిటెంట్ పాత్ర పోషించిందని, 1929 నాటికి కాంగ్రెస్ సంపూర్ణ స్వాతంత్రం నినాదాన్ని ఇచ్చిందని,సిపిఐ ఆధ్వర్యంలో బొంబాయి, సూరత్, పెషావర్, కలకత్తా



అనేక చోట్ల బలమైన కార్మికోద్యమాన్ని నిర్మించిందని తెలిపారు. సంస్థానాల్లో జమీందారీ విధానానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి సాయుధ పోరాటాలు నిర్వహించిందని అన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో, విజయాలతో కమ్యూనిస్టు పార్టీ చరిత్ర నిండి ఉందన్నారు. ఆ దిశలో పయనించడానికి వందేళ్ళ కమ్యూనిస్టు విప్లవ ఉద్యమ ప్రస్థానాన్ని, సమరాలను, త్యాగాలను, అంతకు మించి అందించిన గుణ పాఠాలను పుణికిపుచ్చుకుని ముందుకు సాగడమే మన ప్రథమ కర్తవ్యంగా స్వీకరించాలని ఆయన కోరారు. ఈ సదస్సులో పార్టీ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, కెచ్చల కల్పన, జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం తదితరులు ప్రసంగించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, అమర్లపూడి రాము, శంకర్, భాస్కర్, ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, యాకూబ్ షావలి, వెంకన్న, కల్లూరి కిషోర్, అజ్మీరా బిచ్చ, గోనెల రమేష్, శివ, రాజశేఖర్, లింగాల వీరభద్రం, తోటకూర నరేష్, వెంకటమ్మ, కంచర్ల జ్యోతి, తాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**- భాగం నారాయణ దశదిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే**

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:



అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులను గెలుచుకున్న దివంగత భాగం నారాయణ దశదిన కార్యక్రమాల్లో భాగంగా జరిగిన సంస్మరణ సభలో ఆదివారం జరిగింది. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగరాజు, ఐటిసి పేపర్ బోర్డ్ టిఎన్టియుసి యూనియన్ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ పర్యావరణ ప్రేమికులు లగడపాటి రమేష్



చంద్ పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... భాగం నారాయణ క్రీడా రంగంలో రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారని , వ్యవసాయ రంగంలో ఆదర్శ రైతుగా ఎంతోమంది రైతులకు వ్యవసాయ మెలుకువలు నేర్పారని, వ్యవసాయంలో రైతులు ఆర్థికంగా ఎదగాలని పలు సూచనలు ఇచ్చేవారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మన్ కీ బాత్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నుండి ప్రశంసలు అందుకున్న మొక్కల రాజశేఖర్ ప్రతి రోజు ఒక మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా ఈరోజుకి 2000 రోజులు అయిందని, భాగం నారాయణ దశదినకర్మ కార్యక్రమాలలో భాగంగా వారిని స్మరించుకుంటూ మొక్కలు పంపిణీ చేయడం మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఆపద సమయంలో స్వీయ రక్షణకై కరాటే కుంగ్‌ఫూ క్రీడలు నేర్చుకోవాలి

**- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

ఆపదల సమయంలో తమని తాము రక్షి ంచుకోవడానికి స్వీయ రక్షణ కరాటే క్రీడలను నేర్చుకోవాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచకు చెందిన ప్రముఖ క్రీడాకారుడు ధంసలిపురి వెంకట్ విజయకుమారి ల జ్ఞాపకార్థం ప్రణీత్ కరాటే అకాడమీ ల ఆధ్వర్యంలో తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయి జూనియర్ కరాటే,కుంగ్‌ఫూ క్రీడా పోటీలను నిర్వహించారు.



ఆదివారం పాల్వంచలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొత్వాల పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థి దశ నుండే ఆత్మరక్షణ స్వీయ రక్షణల కోసమే కరాటే వంటి క్రీడను తమ పిల్లలకు తల్లిదండ్రులు నేర్పించాలన్నారు. విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యంతో అంతర్జాతీయ ఖ్యాతి పొందాలని కొత్వాల అన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## గ్రంథాలయం నాకు జీవితాన్ని ఇచ్చింది...

**- నిరుపేదలకు దేవాలయం...**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:



జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు గత కొద్ది సంవత్సరాలుగా చదివి గత సంవత్సరం సింగరేణిలో ఉద్యోగం సాధించిన భూక్య రవి ప్రస్తుతం సింగరేణి హెడ్ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా వర్క్ చేయుచున్నారు. వారికి నిన్న వెళ్ళబడిన గ్రూప్ 3 ఫలితాలలో సీనియర్ ఆడిటర్ గా సెలెక్ట్ అయిన వీరికి గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథాలయ కార్యదర్శి గ్రంథపాలకురాలు జి మణిమృదుల శుభాకాంక్షలు తెలిపారు. రవి మాట్లాడుతూ... గ్రంథాలయం తనకి జీవితాన్ని ఇచ్చిందని గత నాలుగు సంవత్సరాలుగా కష్టపడి చదువుతూ సింగరేణిలో జాబు సంపాదించాను. అది ఆదర్శంగా తీసుకొని పార్ట్ టైం లో గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని ఉద్యోగం సాధించానని నాలాంటి నిరుపేదలకు గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని చేసిన సేవను మరువలేనని కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి సంస్థకు ఎనలేని సేవలందించిన బలరాముడికి సన్మానం...

కొత్తగూడెం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎన్. బలరాం, ఎనలేని సేవలు అందించారు. 2017 డిసెంబర్ నుండి 2025 వరకు సుమారు ఏడు సంవత్సరాల పాటు డిప్యూటేషన్‌పై సేవలందించారు. సింగరేణిలో డైరెక్టర్ (ఫైనాన్స్)గా ప్రారంభించి, డైరెక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్), డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ వెల్ఫేర్), డైరెక్టర్ (ఆపరేషన్స్) వంటి కీలక బాధ్యతలను ఏకకాలంలో సమర్థంగా నిర్వహించి, అనంతరం సీఎండీగా సంస్థను అపూర్వంగా నడిపించారు. పేద కుటుంబ నేపథ్యం నుంచి ఐఆర్ఎస్ స్థాయికి ఎదిగిన ఆయన, సింగరేణిలో కార్మిక కేంద్రిత పరిపాలనకు దిశానిర్దేశం చేశారు. కార్మికుల శాలరీ అకౌంట్లకు అనుసంధానంగా రూ.1 కోటి ప్రమాద బీమా, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమా వంటి పథకాలతో కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయి. వీటితో పాటు కోవిడ్ మహమ్మారి సమయంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా కార్మికులు, వారి కుటుంబాల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. రోజుకు 15-18 గంటల పాటు పనిచేస్తూ, అర్ధరాత్రి వేళల్లోనూ కార్మికుల సమస్యలను పరిష్కరించిన ప్రజా హిత పరిపాలకుడిగా కార్మికుల హృదయాల్లో స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఆ బి కె ఏం ఎస్ కార్యదర్శి పి మాధవ నాయక్, యూనియన్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాని, చీఫ్ ఆర్గనైజషన్ సెక్రటరీ టీ. ఎస్ పవన్ కుమార్, ఇల్లందు ఏరియా కార్యదర్శి లీలా కృష్ణ, ఆర్ జి 1 ఏరియా సెక్రటరీ సాయివేణి సతీష్, పాక కృష్ణ కందుల మహేష్, సెంట్రల్ వర్క్ షాప్ భీమన్న ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఘనంగా ఏపీ మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- జన్మదినాన్ని పురస్కరించుకుని కార్యకర్తలు బైక్ ర్యాలీ**

**- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు కొల్లు వెంకటరెడ్డి**

చంద్రుగొండ ప్రభాతవార్త :

తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వారి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ ఆర్ సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయన 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షులు కొల్లు వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వైఎస్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైఎస్ ఆర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి భారీ కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొల్లు వెంకటరెడ్డి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో ఐదు సంవత్సరాల ముఖ్యమంత్రిగా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి



ప్రజల గుండెల్లో నిలిచిపోయారు అన్నారు. కూటమి నాయకులు ఎన్ని కుతంత్రాలు కుట్రలు అని నాకు కూడా ఈసారి వచ్చేది జగనన్న ప్రభుత్వమే అన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణలో కూడా వైయస్సార్ సీపీకి పూర్వ వైభవం తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైయస్సార్సీపి నాయకులపై కార్యకర్తలపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన ఎన్ని ఇబ్బందులు గురిచేసిన జగన్మోహన్ రెడ్డి కోసం ఎట్టి పరిస్థితుల్లో కూడా పట్టిన జెండాను వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, అభిమానులు, బొగ్గుల శివ నాగిరెడ్డి, కుక్కడపు వెంకటేశ్వర్లు, జంగా కౌశిక్ రెడ్డి, శీలం శ్రీనివాస్ రెడ్డి, ఇనుముల పిచ్చయ్య, కడియాల వెంకన్న, పి వీర మోహన్ రెడ్డి, యువజన నాయకులు చాంద్ పాషా, జానపాటి పెద్దిరాజు, హైమత్, కలీల్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.




# రెండు రాష్ట్రాల కరాటే కుంగ్ ఫు పోటీలు ప్రారంభం...

పాల్వంచ టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:



పాల్వంచకు చెందిన ప్రముఖ క్రీడాకారుడు ధంసలిపురి వెంకట్ విజయకుమారి ల జ్ఞాపకార్థం ప్రణీత్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయి జూనియర్ కరాటే, కుంగ్ఫూ క్రీడా పోటీలను నిర్వహించారు. ఆదివారం పాల్వంచలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పోటీలను మాజీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకుడు తడికమల్ల ప్రణీత్, జిల్లా క్రీడాధికారి పరంధామరెడ్డి, కేటీపీఎస్ ఎస్పిఎఫ్ ఆర్ఐ రామారావు, పట్టణ పోలీస్ ఎస్ఐ కళ్యాణి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వి నరేష్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వరరావు, సింధు తపస్వి, డి వెంకట్ కుమార్తె భోగిని సౌమ్య, అల్లుడు బోగిని శ్రీను, కుమారులు దంసలపూరి చైతన్య ,దంసలపూరి సాయి కృష్ణ, లతో పాటు బందేల అన్వేష్, కొండం వెంకన్న గౌడ్, బద్ది కిషోర్, కాపర్తి వెంకటాచారి, చాంద్ పాషా, కట్ట సోమయ్య, కటుకూరి శేఖర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతిపితని అవమానపరిచిన మోడీ ప్రభుత్వం గద్దె దిగాలి...

**- పాల్వంచలో కాంగ్రెస్ ఆందోళన కార్యక్రమం**

**- రాష్ట్ర మార్క్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

భారతదేశానికి అహింసా సిద్ధాంతంతో స్వాతంత్రం సముపార్జించి పెట్టిన మహాత్ముడు జాతిపిత మహాత్మా గాంధీ పేర గ్రామీణ పేదల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గపు చర్య అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ టీపీసీసీ, డీసీసీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో పాల్వంచలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచ మార్కెట్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చిత్రపటాలు చేత పూని విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజల బతుకుతెరువు కోసం గత 20 సంవత్సరాలుగా క్రితం సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో



100 రోజుల ఉపాధి హామీ అందేలా చర్యలు చేపట్టిందన్నారు. కేంద్రంలో మోడీ, అమిత్ షా ల నేతృత్వంలోనే బిజెపి ప్రభుత్వం అధికార మదంతో గాంధీ పేరును తొలగించి యావత్ భారత ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించకుండా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని కొత్వాల హెచ్చరించారు. ఈ కార్యక్రమాని కి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ అధ్యక్షత వహించగా, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కిన్నెరసాని సర్పంచ్ వజ్జా రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, కట్ట సోమయ్య, ఎస్. కె చాంద్ పాషా, మాలోత్ కోటి నాయక్, కటుకూరి శేఖర్, డిష్ నాగేశ్వరరావు, అడేపు చిన్న వెంకటరామయ్య, అజ్మీర జగదీష్, తేజావత్ కిషోర్, సాంబయ్య, వై వెంకటేశ్వరరావు, బ్యాంక్ చారి, అనాసి శ్రీను, ఎస్ కే బాషా, సంగెం చారి, హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ములకలపల్లి మండలంలోని 19 పంచాయతీల్లో నేడు నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం


ములకలపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

మండలంలోని నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల కొలువుకు రంగం సిద్ధమైంది. రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచులుగా, వార్డు సభ్యులుగా విజయం సాధించిన వారితో నేడు అనగా 22వ తేదీన (సోమవారం) ప్రమాణ స్వీకారం చేయించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామారావు ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. మండల పరిధిలోని 19 గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం మరియు ఆయా పంచాయతీల మొదటి సమావేశం నిర్వహించనున్నారు. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాలలో జరిగే ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు అందరూ నిర్ణీత సమయానికి హాజరై పదవీ బాధ్యతలు స్వీకరించాలని కోరారు. ప్రమాణ స్వీకారం పూర్తయిన వెంటనే నిర్వహించే తొలి సమావేశంలో గ్రామాల్లో చేపట్టాల్సిన అత్యవసర పనులు, అభివృద్ధి ప్రణాళికలపై చర్చించనున్నారు.

# ఉపాధిహామీ పథకంని నిర్వీర్యం చేసే కుట్రలను తిప్పికొట్టాలి..

లక్ష్మీ దేవిపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

లక్ష్మీ దేవిపల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఈజిఎస్ 100 రోజుల ఉపాధిహామీ పథకంని నిర్వీర్యం చేసే కుట్రలకు వ్యతిరేకంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. 2005లో నాటి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశ ప్రధానికి ఉన్న సమయంలో దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో బడుగు, బలహీన, పేద, దళిత, అణగారిన, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ పథకం రూపకల్పన చేశారు. నాటి నుండి నేటి వరకు పతకం పేదలకు ఆసరాగా ఉండగా, నేటి మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దుచేసి పేదల నడ్డి విరిచి



ఆదానిలకు, అంబాణిలకు, టాటా, బిర్లాలకు మేలు చేయాలని ఈపథకాన్ని రద్దుచేసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. లక్ష్మీ దేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ ఎదుట నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ దేవిపల్లి, భావోజీతండ, సంజయ్ నగర్, సాటివారిగూడెంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు తాటి. అనిత, తాటి బాలకృష్ణ, అజ్మీర లైలా, వంకుడోత్. హతీరం, వజ్జ. భాస్కర్ లను

# జగన్నాథపురంలో మిన్నంటిన జగన్ జన్మదిన వేడుకలు

ములకలపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ములకలపల్లి మండలంలో శనివారం అభిమానులు, పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

**- హోరెత్తిన బైక్ ర్యాలీ**

జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని జగన్నదపురం, ముత్యాలంపాడు, మరియు సర్వారం గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు భారీ




మోటార్ సైకిల్ ర్యాలీ చేపట్టారు. పార్టీ జెండాలు చేతబూని, జైజై జగన్ జైజై అంటూ నినాదాలు చేస్తూ యువత మరియు అభిమానులు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామ వీధులన్నీ వైఎస్సార్సీపీ రంగులతో కళకళలాడాయి.

**- జగన్నాదపురం సెంటర్‌లో కేక్ కటింగ్ ర్యాలీ**

అనంతరం జగన్నాదపురం మెయిన్ సెంటర్లో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తమ నాయకుడు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజల పక్షాన పోరాటం సాగించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఉమ్మడి జగన్నాథపురం పంచాయతీ మాజీ సర్పంచ్ సోయం కృష్ణ, సురభి సత్యం, బొల్లిపల్లి సురేష్ , లోకేంద్ర, మిడియం హరినాథ్, చెన్నారావు, గాదె గోని వెంకటేష్ గౌడ్ , తాటి రామణబాబు, మడకం రవి, నరసింహారావు, పిడియాల నరేష్ అనుబంధ విభాగాల సభ్యులు మరియు జగన్ అభిమానులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు మార్గం మానవాళికి ఆదర్శం: పైడిపల్లి

**బోనకల్, ప్రభాతవార్త** : క్రీస్తు మార్గం మానవాళికి ఆదర్శమని పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ అన్నారు ఆదివారం తెలుగు బాప్టిస్ట్ చర్చిలో సంఘస్తులు దైవ సేవకులు సదానంద్ పాల్ ఏర్పాటు చేసిన ఏకగ్రీవ సర్పంచి శ్రీమతి అనిత సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టుకను పురస్కరించుకొని గ్రామంలోని నిరు పేదలకు చీరలు పంపిణీ చేయడం సంతోషం ఇచ్చిందన్నారు, సాధ్యమైనంత వరకు గ్రామ అభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తామని, ప్రజా సేవలోనే కొనసాగుతామని ఆయన అన్నారు, అనంతరం



కేక్ కట్ చేసి అందరికీ పంచారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## జిల్లా స్థాయిలో శ్రీ గ్లోబల్ విద్యార్థుల ప్రభంజనం

**- విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తా చాటిన వసీఫ్ అక్మల్, పుష్పక్ చంద్ర...**

**- కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్న వైనం**

**- పలువురు ప్రశంసల జల్లు..**

చింతకాని ప్రభాతవార్త డిసెంబర్ 21 :

విద్య వైజ్ఞానిక ప్రదర్శన 2025 లో శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు ఆదివారం ఖమ్మం పట్టణం ఎస్ ఎఫ్ ఎస్ హై స్కూల్ బల్లేపల్లి లో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2025 సీనియర్ విభాగనికి ప్రదర్శన నిర్వహించారు దీనిలో వేస్ట్ మేనేజ్మెంట్ అండ్ ఆల్టర్నేటివ్ ప్లాస్టిక్ థీమ్ విభాగంలో శ్రీ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులు ఎస్.కె వసీఫ్ అక్మల్, కే. పుష్పక్ చంద్ర జిల్లాస్థాయి మొదటి బహుమతిని కైవసం చేసుకోవడం



జరిగింది జిల్లాస్థాయి లో అత్యంతమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిస్ట్రిక్ట్ క్వాలిటీ కోఆర్డినేటర్ (ఏ ఎమ్ ఓ) పి. ప్రభాకర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని చేతుల మీదగా అందుకోవటం జరిగింది... ఈ సందర్భంలో శ్రీ గ్లోబల్ హైస్కూల్ ఫౌండర్ ఇనుకుల్లా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2025లో భాగంగా సీనియర్ విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో శ్రీ గ్లోబల్ హైస్కూల్ నీ నిలబెట్టిన విద్యార్థులను ,విద్యార్థులకు సహకరించిన సైన్స్ టీచర్స్ పవన్ కుమార్, కృష్ణ లను అభినందించడం జరిగింది. ఇంతటి ఘనవిజయాన్ని సాధించినటువంటి విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం పలువురు మేధావులు ప్రశంసల జల్లు కురిపించారు.

## పల్లెల్లో సర్పంచ్ లు బాధ్యతతో అభివృద్ధి చేసుకోవాలి...

**- ఏకగ్రీవంగా ఎన్నుకున్న రేపల్లెవాడ సర్పంచ్ అంబికాకు ఘన సత్కారం...**

**- పలువురు వక్తలు ప్రశంసలు...**

చింతకాని ప్రభాతవార్త డిసెంబర్ 21:



మండలంలో ప్రతి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులందరూ ప్రజలు ఏ నమ్మకంతోనైతే ఓటు వేసి గెలిపించారో ఆ నమ్మకాన్ని బాధ్యతతో నిర్వర్తించి అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం మండల పరిధిలో రేపల్లెవాడ గ్రామం పంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవంగా కావడంతో సర్పంచ్ మదుపల్లి అంబిక ను ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నూతి మాట్లాడుతూ, చింతకాని మండలంలో 26 గ్రామపంచాయతీలలో సిపిఐ కాంగ్రెస్ పొత్తుల్లో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు అందరు కూడా తమ గ్రామాలను అభివృద్ధి చేయాలంటే కాంగ్రెస్ పార్టీ తరఫున డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ద్వారా నిధులు మంజూరు చేయడానికి ఆయన సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క సర్పంచ్ ఉప సర్పంచ్లు బాధ్యతతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అంతేకాకుండా రాజకీయాల కతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసి ప్రజలకు కావలసిన అవసరాలను తీర్చి అందరు మనసుల్లో మీరు గుర్తుండిపోయేలా చూసుకోవాలన్నారు. రాబోయే కాలంలో కూడా ప్రజలు మిమ్మల్ని ఆదరించేలా చూసుకోవాలని, ఎక్కడా కూడా విమర్శలకు తావు లేకుండా చూసుకోవాలని, అభివృద్ధి ధ్యేయంగా పనిచేసుకొని ప్రజల మన్ననలను పొందాలని తెలిపారు. ప్రజలకు ఎంత సేవ చేయడం ఎంతో అదృష్టం అన్నారు సేవలకు తగిన ప్రతిఫలాన్ని ప్రజలు అందిస్తారని ఆయన తెలిపారు సేవ చేసిన నాయకుడిని గుర్తించే విషయంలో ప్రజలు ముందు ఉంటారని ఆయన తెలిపారు అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులను , రేపల్లెవాడ గ్రామం నుండి ఏకీగ్రీవంగా ఎన్నికైన వారందరినీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మదుపల్లి భాస్కర్ గౌడ్ కోడలు మడిపల్లి అంబికా ను ఘనంగా శాలవులతో బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ , మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు దూసరి.నేతాజీ, పర్స.రామచంద్ర రావు, ఆవుల. నరసింహారావు, గాదె. రాముడు, కొప్పుల రజిని,కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషోర్, సిపిఐ మండల కార్యదర్శి దూసరి. గోపాలరావు, తోటకూరి. హరీష్, ఆళ్ల రవీంద్ర, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చట్టు వెంకటేశ్వర్లు, బందెల.నాగర్జున తిరుపతి గోవిందరావు, రామకృష్ణ పురం సొసైటీ డైరెక్టర్ కోటేశ్వరరావు, మంకెన నాగేశ్వరరావు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న పంచాయతీ కార్యాలయాలు..

**- నేడు సర్పంచుల ప్రమాణస్వీకారం**

ముదిగొండ ప్రభాతవార్త : ముదిగొండ మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలు నేడు జరగనున్న నూతన సర్పంచుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముస్తాబవుతున్నాయి. మండలంలో ఉన్న 25 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పేరుకుపోయిన దుమ్ము దులిపి, గదులతో పాటు కార్యాలయ ఆవరణలను శుభ్రం చేసి నూతన రంగులు అద్దారు. పాలకవర్గ సభ్యుల పేర్లను బోర్డులపై లిఖిస్తూ కార్యాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.గత రెండు సంవత్సరాలుగా పంచాయతీలకు ఎన్నికలు జరగకపోవడంతో కార్యాలయాలు వెలవెలబోయిన పరిస్థితి నెలకొంది. తాజాగా ఎన్నికలు పూర్తికావడంతో పంచాయతీ కార్యదర్శులు,



సిబ్బంది దగ్గరుండి కార్యాలయాల సన్నద్ధ పనులు చేపట్టారు. దీంతో రంగులతో కళకళలాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయాలు ఆకర్షణీయంగా మారాయి.సోమవారం మండలవ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణస్వీకార కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో కార్యాలయాలన్నీ సిద్ధం చేశారు.

## న్యాయవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న లోక్ అదాలత్

**- విజయవంతంగా ముగిసిన మెగా లోక్ అదాలత్**

**- 1587కేసుల పరిష్కారం, రూ.5.25 లక్షల జరిమానా**

మధిర డిసెంబర్ 21 ప్రభాతవార్త :

భారతదేశ న్యాయవ్యవస్థలో లోక్ అదాలత్ లు కీలక పాత్ర పోషిస్తున్నాయని జడ్జి దీప్తి వేముల అన్నారు. ఆదివారం మధిర కోర్టుల ఆవరణలో నిర్వహించిన మెగాలోక్ అదాలత్ సందర్భంగా న్యాయమూర్తి దీప్తి వేముల మాట్లాడుతూ లోక్ అదాలత్లు న్యాయ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రజలు కోర్టుల చుట్టూ తిరగకుండా, తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్లు ఎంతో ఉపకరిస్తాయన్నారు. మెగా లోక్ అదాలత్ ద్వారా పాత కేసులు స్నేహపూర్వకంగా పరిష్కారమవడంతో కోర్టులపై భారం తగ్గడమే కాకుండా, ప్రజల్లో న్యాయ వ్యవస్థపై నమ్మకం మరింత పెరుగుతోందని అన్నారు. ఈ మెగా లోక్ అదాలత్లో మొత్తం



1587 కేసులు పరిష్కరించబడి, వాటి ద్వారా రూ.5,25,000 జరిమానా విధించడం జరిగిందని న్యాయమూర్తి వెల్లడించారు. అదేవిధంగా దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సివిల్ కేసులు న్యాయమూర్తి పరిష్కరించారు .ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు,సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని , ఇందుకు సహకరించిన న్యాయవాదులను, పోలీసు అధికారులను, కోర్టు సిబ్బందిని న్యాయమూర్తి అభినందించారు..

## నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు హార్దిక శుభాకాంక్షలు..

**- కాంగ్రెస్ మండల పార్టీ..**

బోనకల్ ప్రభాతవార్త:





1. కర్నాటి రామకోటేశ్వరరావు రాయన్నపేట 2. 2.పిల్లలమర్రి నాగేశ్వరరావు ముష్టికుం 3. పైడిపల్లి అనితకలకోట. 4. తుల్లురి లక్షీ ్మనరసయ్య తూటికుంట్ల. 5.మంద మంగమ్మ రామాపురం. 6. కొంగల శ్రీనివాసరావు నారాయణపురం. 7. కొమ్మ గిరి బిక్షమయ్య సీతానగరం. 8. తాళ్లూరి వెంకటరమణ రాపల్లి. 9. చంద్ర సరిత చిన్న బీరవల్లి. 10. మర్రి సురేష్ మోటమర్రి. 11. అనుమోలు చంద్రకళ చిరునోముల. 12. ఈది కనక తార బ్రాహ్మణపల్లి. 13. భూక్య భ ద్రు రావినూతల. 14. ఇస్రం కరుణ గోవిందాపురం (ఏ )

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

**- అక్రమ ఇసుక రవాణా దారికి అడ్డంగా మరలా ట్రెంచ్**

**- అక్రమార్కులు అత్యుత్సాహం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు**

**- భద్రాచలం సీఐ నాగరాజు**

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :

ఇటీవల కాలంలో భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డు శివారులో గల ఇసుక ర్యాంపు వద్ద నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా కొందరు అక్రమార్కులు ఇసుకను ట్రాక్టర్ల ద్వారా దోచేస్తున్నారన్న సమాచారం మేరకు... పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖ ల సమన్వయంతో అక్రమార్కులు ఏర్పాటు చేసుకున్న వక్రమార్గానికి మధ్యలో ఇటీవల ట్రెంచ్ కొట్టారు. కాగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో అధికారులు నిమగ్నం అవ్వగా ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు ట్రెంచ్ ను పూడ్చి మరలా తమ అక్రమ ఇసుక రవాణాను కొనసాగించారు. దీంతో సమాచారం అందుకున్న పట్టణ సీఐ నాగరాజు మరల మార్గానికి మధ్యలో జెసిబి సహాయంతో ఆదివారం రాత్రి ట్రెంచ్ కొట్టించారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ.... మరలా అక్రమార్కులు ఇసుకను దొంగలించడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవడం



జరుగుతుందని, అక్రమార్కులు ఎంతటి వారైనా ఉపేక్షి ంచేది లేదని హెచ్చరించారు. ఇసుక రవాణా చేస్తూ ట్రాక్టర్లు పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఈ విషయంలో ఎటువంటి పైరవీలకు గాను, ఒత్తిళ్లకు గాను పోలీస్ శాఖ వెనకడుగు వేసేది లేదని తీవ్రంగా హెచ్చరికలు జారీ చేశారు. అనునిత్యం ఇసుక ర్యాంపు ఏరియా వద్ద పోలీసు గస్తి ఉంటుందని, ఎవరైనా మరలా ట్రెంచ్ ను పూడ్చి ఇసుక రవాణా కు పాల్పడితే వదిలేది లేదని తెలిపారు.

# కూర్మావతారంలో పర్ణశాల రామయ్య దర్శనం

**- నేడు వరహావతారంలో దర్శనం ఇవ్వనున్న రామయ్య**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కు అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలం పర్ణశాల పుణ్యక్షేత్రంలో రామచంద్ర ప్రభు వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా శ్రీ విష్ణుమూర్తి ద్వితీయ అవతారమైన కూర్మావతారంలో ఆదివారం దర్శనమిచ్చారు. అర్చక స్వాములు శ్రీ స్వామివారి ఉత్సవమూర్తిని కూర్మావతారంలో అలంకరించి భక్తుల సందర్శనార్థం ప్రత్యేక వేదికపై ఆశీనులను చేశారు. అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు కూర్మావతార విశిష్టతను భక్తులకు వివరించారు.దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే పామును తాడుగా చేసుకొని, అమృతానికై క్షీ రసాగరాన్ని చిలుకుతున్న సమయములో, ఏ ఆధారం లేక మందరగిరి మునిగిపోగా,



దేవతలు, రాక్షసుల ప్రార్థనపై శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకొని పైకెత్తి సహాయపడ్డాడు. ఈ అవతారాన్ని దర్శించుట వలన శనిగ్రహ సంబంధమైన దోషాలు తొలగుతాయని తెలిపారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హైదరాబాద్ కు చెందిన కాకర్ల హనుమంతరావు భాగవతార్ అనే కళాకారుడు ప్రదర్శించిన భీష్మ ప్రతిజ్ఞ అనే హరికథ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. కాగా శ్రీ స్వామివారు నేడు శ్రీ విష్ణుమూర్తి మూడవ అవతారమైన వరాహవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# ముమ్మరంగా సాగుతున్న ముక్కోటి పనులు

**- భారీ ఎత్తున ఏరు పండుగ**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



ఈనెల 29, 30 తేదీలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, వైకుంఠ ద్వార దర్శనం నకు సంబంధించిన అన్ని ఏర్పాట్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, అలాగే గోదావరి రివర్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం పెద్ద ఎత్తున చేపడుతున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని ఏరు ఫెస్టివల్ మరియు గోదావరి కరకట్టల పక్కన కల్చరల్ ప్రోగ్రామ్ కు సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం మరియు ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు వచ్చే భక్తులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించిన పర్యాటక స్థలాలను కనువిందు కలిగించేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈనెల 22వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతిరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న దర్శనీయ స్థలాలను పర్యాటకులు దర్శించుకునేలా ప్రణాళికల రూపొందిస్తున్నామని, బెండలపాడు కనిగిరి గుట్టలు, కిన్నెరసాని ప్రాజెక్టు, దుమ్ముగూడెం



మండలంలోని బొజ్జిగుప్ప గ్రామం, అలాగే గోదావరి కరకట్టల దగ్గర కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహణ, ఆదివాసి మరియు ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలచే ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కనివిని ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున పర్యాటకులు, భక్తులు మరియు భద్రాచలం పట్టణ ప్రజలు తప్పనిసరిగా ఈ కార్యక్రమాలకు వచ్చి తనివి తీరా తిలకించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్, ఏఈ వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ రాము, డి ఈ రవితేజ, దేవస్థానం డి రవీందర్, ఏపీఎం త్రిగుణ, జగదీశ్వర్, జిపిఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటికి వచ్చే భక్తులు మ్యూజియం తిలకించేలా ముమ్మర ఏర్పాట్లు

**- విద్యుత్ కాంతులతో ఆకర్షణీయ ప్రచార ఫ్లెక్సీ ఏర్పాటు**

**- ఐటిడిఏ పిఓ బి. రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :






ఐటీడీఏ ప్రాంగణంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కు వచ్చే భక్తులు మరియు పర్యాటకులు మ్యూజియం తిలకించడానికి వారికి మ్యూజియంలో పొందుపరిచిన కళాఖండాలు తెలిసే విధంగా విద్యుత్ కాంతులతో రూపొందించిన సమాచార స్వాగతం బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం రాత్రి మిథిలా స్టేడియం పక్కన ఉన్న విద్యుత్ కాంతులతో రూపొందించిన గిరిజన మ్యూజియం స్వాగతం బోర్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి విచ్చేయుచున్న యాత్రికులు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, కళలు, వాసవి కళాకృతులు మరియు జీవనశైలిని దగ్గరగా ఆస్వాదించడానికి వివిధ పెయింటింగ్ చిత్రాలతో మ్యూజియం రూపొందించడం జరిగిందని, భక్తులు మరియు యాత్రికులు మీ కుటుంబ సభ్యులతో కలిసి గిరిజన వారసత్వాన్ని ఆస్వాదించి గిరిజన మ్యూజియం దగ్గర ఏర్పాటుచేసిన గిరిజనుల సంప్రదాయ వంటకాలను తనివి తీరా రుచి చూసి గిరిజన మ్యూజియం, ఉన్నతమైన సాంప్రదాయాల సంగ్రహాన్ని మీ రాష్ట్రం, జిల్లా, గ్రామాలలో తెలిసే విధంగా తెలియజేయాలని ఆయన అన్నారు. అనంతరం బ్రిడ్జి సెంటర్, దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాగత బోర్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీఎస్ఓ ప్రభాకర్ రావు సిబ్బంది వంశీ, దినేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను సహించం..

**- ములకలపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల ధర్నా**

ములకలపల్లి, డిసెంబర్ ప్రభాతవార్త :

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేదల జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న ఆదేశాలతో, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మార్గదర్శకత్వంలో ములకలపల్లి మండల కేంద్రంలో ఆదివారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాలో నాయకులు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో బిల్లు ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఇటువంటి ఖినల్ల చట్టాలఖి వల్ల పేద కూలీలు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికాన్ని నిర్మూలించే పథకాలను నీరుగార్చడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. కేంద్రం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, మండల కాంగ్రెస్ నాయకులు, అన్ని పంచాయతీల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.



## మేడారం తల్లులను దర్శించుకున్న శెట్టి కుటుంబం

**ఖమ్మం అర్బన్,డిసెంబర్ 21 (ప్రజావార్త):**



తెలంగాణ రాష్ట్రం లోని అతి పెద్ద జాతర మన మేడారం జాతర.. ఆదివాసీ ప్రాంతం ములుగు జిల్లాలో అతి పెద్ద గిరిజన పండుగ.. వనదేవతలు సమ్మక్క తల్లి సారలమ్మలను దర్శించుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు మరియు అతని కుటుంబ సభ్యులు.. తల్లుల గద్దెల దగ్గరకు వెళ్లి దర్శించుకున్న తరువాత మెక్కులు వున్నవారు వారంతా బంగారాన్ని తూకం వేసి సమర్పించుకుంటారు. ఇది అక్కడ తరతరాలుగా నడుస్తున్న ఆనవాయితీ.. దానిలో భాగంగా శెట్టి దంపతులు వెళ్లి తల్లులను



దర్శించుకోవడం జరిగింది..అదే సమయంలో ఇల్లందు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీ గుమ్మడి నర్సయ్య కలిశారు.. గుమ్మడి నర్సయ్య ప్రజల మనిషి తనకంటూ ఇల్లు కూడా లేని నిస్వార్థ జీవి. ఐదు పర్యాయాలు గెలిచిన తన జీవిత ప్రయాణము బస్సు లోనే కొనసాగుతుంది.. తన బయోపిక్ సినిమాగా తీసే తరుణంలో గుమ్మడి నర్సయ్య కలవడం అదృష్టంగా వుంది అని శెట్టి ఫీలయ్యారు




## నాపై కుట్ర జరుగుతోంది

- చట్టపరంగా బుద్ధి చెబుతా
- ఆ కంపెనీతో నాకు ఎలాంటి సంబంధం లేదు
- విలేకర్ల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు

నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

తన ఎదుగుదలను అడ్డుకోవడానికి ప్రత్యర్థులు నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని, అందులో భాగంగానే తనపై అక్రమ కేసులు బనాయించారని పార్టీ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు. పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక, కొంతమంది తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వివాదాస్పద కంపెనీలో తనకు భాగస్వామ్యం ఉందని వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. "సదరు కంపెనీలో నాకు



ఎటువంటి వాటా లేదు, ఎటువంటి భాగస్వామ్యం లేదు. కేవలం ఆ కంపెనీ వ్యక్తులు నాకు తెలుసు అన్న కారణంతో నన్ను ఈ కేసులోకి లాగడం అత్యంత దురదృష్టకరం" అని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుత పరిస్థితులపై స్పందిస్తూ, "ధర్మం ఎప్పుడూ నిజాయితీ పక్షాన ఉంటుంది. తాత్కాలికంగా అధర్మం గెలిచినట్లు అనిపించినా, తుది విజయం మాత్రం సత్యానిదే అవుతుంది" అని వ్యాఖ్యానించారు. చట్టంపై మరియు పోలీసు వ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని, విచారణలో భాగంగా పోలీసులు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తామని, పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, మీడియా ఇంచార్జి డా.నెల్లూరి బెనర్జీ, ఉపాధ్యక్షులువీరవల్లి రాజేష్ గుప్తా, సుదర్శన్ మిశ్రా, రజినీ రెడ్డి, మనీ, సోషల్ మీడియా ఇన్చార్జి శ్రీకృష్ణ, సీనియర్ నాయకులు సుబ్బారావు,రుద్ర గాని మాధవ్, మేకల నాగేందర్, రవీందర్ పాల్గొన్నారు

## ధ్యానంతో ఒత్తిడి దూరం

- అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త:**



రోగ నిరోధక శక్తిని, మనసు ఒత్తిడిని తగ్గించడంలో యోగా ధ్యానం కీలకపాత్ర పోషిస్తుందనిజిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా ఖమ్మం నగరం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకులక్ష్మీనారాయణ రావు అడ్వకేట్ అధ్యక్షతన జరిగిన ధ్యాన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్నా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రకటించినటువంటి అంతర్జాతీయ యోగా మరియు ధ్యాన దినోత్సవం జరుపుటకు నిర్ణయించడం వలన ప్రపంచ శాంతి కోసం ఇలాంటి నిర్ణయాలు తోడ్పడుతాయని అన్నారు. నగరంలోని 40 యోగా సంస్థలను ఒక తాటిపై వచ్చి ఈ సంబరాలు జరుపుకోవడం చాలా ఆనందకరమని కొనియాడారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు వలన జబ్బులు వస్తున్నాయని వారు పుట్టిన గ్రామంలో ఆ రోజుల్లో 100




సంవత్సరాలు జీవించిన వారి గురించి పెరటి కూరగాయలు పండ్లు తిని ఆరోగ్యంగా జీవించారని అన్నారు. మానసిక ఒత్తిడి జయించడంతోపాటు , శారీరక శ్రమ ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని అన్నారు. సభికులందరితో కో కన్వీనర్ కాశి న ఆనంద ప్రసాద్ గంటసేపు ధ్యానం చేయించినారు. ధ్యానం అంటే శ్వాసపై ధ్యాస ఎలా చేయాలో చెప్పారు. రిటైర్డ్ ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారి ప్రముఖ హోమియో డాక్టర్ నరసింహారావు గారు ప్రసంగిస్తూ ఏఏ జబ్బులకు ఎలాంటి యోగ ధ్యానం చేయాలో సవివరంగా సవివరంగా చెప్పారు. మరొక వక్త డాక్టర్ కనకలక్ష్మి ప్రసంగిస్తూ తిరుమలాయపాలెం నేమరపతి క్లినిక్ లో దీర్ఘకాలిక జబ్బులను యోగా థెరపీ ద్వారా నయం చేస్తున్నామని ఉదాహరణతో సహా ఇచ్చారు. బ్రహ్మకుమారి అక్కయ్య మరియుఖమ్మం నగరంలోని యోగా సెంటర్ నిర్వాహకులు గురువులు డాక్టర్ సురేష్, కోదండరాం, సీతారాములు, దామా స్వరూప, సంధ్య, వాకర్స్ శ్యామ్, కృష్ణమూర్తి, ఆలస్యం సీతయ్య, జంజీరాల వెంకట రాములు,, సురేష్ తదితరులు ప్రసంగించారు. ఏదులాపురం గ్రామ యోగ సెంటర్ నిర్వాహకురాలు కల్పనా యోగా భంగిమలతో నృత్య రూపకం ఆహుతులను ఆకట్టుకుంది చావా ఉమామహేశ్వరరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## సెల్ ఫోన్ అందజేసిన ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్

**మధిర డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

బస్సులో ప్రయాణిస్తూ బస్సులో సెల్ ఫోను ను మర్చిపోయి దిగిపోయిన ప్రయాణికునికి దానిని అందించి మధుర ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. ఆదివారం మధిర నుండి విజయవాడకు వెళుతున్న బస్సులో ప్రయాణించి ఎర్రుపాలెం స్టేజ్ వద్ద దిగిపోయిన మహిళ ప్రయాణికురాలు మంజుల సీటు వద్ద సెల్ ఫోన్ను గుర్తించిన కండక్టర్ నాగుల్ మీరా దాని లో ఉన్న నెంబర్ ద్వారా ప్రయాణికురాలికి సమాచారం అందించారు. బస్సు మదిరెడ్డి పోకు తిరిగి వచ్చిన తర్వాత



ప్రయాణికురాలు బంధువులకు సుమారు 35 వేల విలువ గలిగిన సెల్ ఫోను ను డి ఎం శంకర్రావు సమక్షంలో డ్రైవర్ ఎల్విపి రెడ్డి కండక్టర్ నాగుల్ మీరా అందజేశారు. ప్రయాణికుల భద్రత తో పాటు ప్రయాణికుల వస్తువులకు కూడా ఆర్టీసీ భరోసాగా ఉంటుందని మరోసారి సిబ్బంది నిరూపించారు. ప్రయాణికుడు డ్రైవర్ కండక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీది గాడ్సే వారసత్వం

- గాంధీ పేరు అంటే అంత అయిష్టమా
- డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



బీజేపీది గాంధీని చంపిన గాడ్సే వారసత్వమని నేడు బిజెపి ప్రభుత్వం విధానాలతో తేటతెల్లం అవుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరసనగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ టిపిసిసి పిలుపుమేరకు ఖమ్మం నగరంలో గాంధీ చౌక్ లో గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... ఈ దేశంలో బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం 11 ఏళ్ల పరిపాలల్లో ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ. పేదరికాన్ని నిర్మూలించాల్సిన ప్రభుత్వమే, పేదరికాన్ని పెంచి పోషిస్తుందని, ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ దేశంలో ప్రతి ఒక్కరికి , ప్రతి పేదవాడికి ఉపాధి కల్పించి తద్వారా వారి జీవన శైలిని మార్చే విధంగా ఆకలి మరణాలు ఉండకూడదని ఓ బృహత్కర కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు ఉపాధిని కల్పించే ఒక చట్టాన్ని తీసుకొచ్చి ఆ పథకం పేరు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గా రూపొందించి ప్రజలకు అందిస్తే ఈనాడు ఆ చట్టాన్ని రద్దు చేసి రాక్షస ఆనందాన్ని పొందుతున్న ఈ బీజేపీ ప్రభుత్వం పనితీరును ఖచ్చితంగా ఎండగడతాం ప్రజల పక్షాన ప్రజా సంక్షేమ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఇలాంటి ద్వంద వైఖరిని మానుకోకపోతే తగిన గుణపాఠం చెప్తావని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు మార్పు పై మోదీపై మండిపడ్డారు,ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య,జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు,మలీదు వేంకటేశ్వర్లు,లకావత్ సైదులు నాయక్, గజ్జల లక్ష్మీ వెంకన్న,పల్లెబోయిన భారతి చంద్రం,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్,జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26న పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

## - సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20:

ఈనెల 26వ తారీఖున సిపిఐ పార్టీ 101వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా వాడవాడల నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు స రెడ్డి పుల్లారెడ్డి అన్నారు.ఆయన ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో మణుగూరు మండల పట్టణ కార్యవర్గ సమావేశం వేల్పుల నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాల పూర్తవుతున్న సందర్భంగా 101 వ ఆవిర్భావ దినోత్సవం 26న ఘనంగా నిర్వహించుకోవాలని దీనికి మండలంలో పట్టణంలో అన్ని గ్రామాలలో సిపిఐ దిమ్మెలకు రంగులు వేసుకొని ,జెండాలను ఎగురవేయాలని పులుపునిచ్చారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఉద్యమాలు నిర్మించి పేద ప్రజల హక్కుల సాధనకై అలుపెరగని పోరాటాలు కొనసాగించిందని అధికారంలో ఉన్నా లేకున్నా నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాటం నిర్వహించి పీడిత ప్రజల కోసం కార్మిక వర్గాల కోసం అణగారిన ప్రజల కోసం నిత్యం పోరాటాలు కొనసాగిస్తూ వారికి అండగా నిలుస్తూ ఎన్నో పోరాటాలు కొనసాగించిన సిపిఐ పార్టీని ప్రజలు వారి గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తున్నారని అ న్నారు. అధికారం ఉన్నా లేకున్నా ఎర్రజెండా పేదలకు అండగా నిలుస్తుంది అన్నారు. మణుగూరు మండలంలో అభివృద్ధిలో సిపిఐ



పార్టీ ఎనలేని కృషి చేసిందని ప్రతి గ్రామంలో సిపిఐ అభివృద్ధి కనబడుతుందని వారు అన్నారు. ఈ నెల 26న జరిగే పార్టీ ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఒక్కరూ పండుగ దినంగా జరుపుకోవాలని అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల ముగింపు వేడుకలు జనవరి 18కి వాయిదా వేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోమహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ ౖ కుమారి జిల్లా, సమితి సభ్యులు జంగం మోహన్ రావు ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీ ౖనారాయణ, మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు ,పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ , సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ ,జిల్లా సమితి సభ్యులు ఎడారి రమేష్, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య, ఏఐటియుసి మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగాని సమ్మక్క కొడిమెల సుజాత, సిపిఐ మణుగూరు మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, కార్యవర్గ సభ్యులు వజ్జా వెంకటేశ్వర్లు, మంద కోటేశ్వరరావు




# ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన

పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 21:




మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని "వీబీ-జీ రామ్ జీ"గా మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఇ బయ్యారం క్రాస్ రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం నాయకత్వంలో నిరసన చేపట్టగా,పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఉపాధి కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మానవహారాన్ని ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరు దేశంలోని పేదలు,గ్రామీణ కార్మికులకు ఆశా భరోసాగా నిలిచిందని,అటువంటి పథకానికి పేరు మార్చడం గాంధీజీ ఆశయాలకు విరుద్ధమని కాంగ్రెస్ నేతలు కంది సుబ్బారెడ్డి అన్నారు.ఉపాధి హామీ చట్టం వల్ల కోట్లాది గ్రామీణ కుటుంబాలకు ఉపాధి, ఆర్థిక భద్రత లభించిందని, ఆ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను సహించబోమని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలపై కత్తి పెట్టి, పేర్లు మార్చడంతో బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.ఉపాధి హామీ పథకంలో పనిదినాలు, నిధులు పెంచాల్సిన అవసరం ఉన్న సమయంలో,పేరు మార్పుతో ప్రజల దృష్టిని మళ్లించాలనుకుంటోందని ఆరోపించారు.గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం, వలసలు పెరుగుతున్న వేళ ఈ పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు "మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని అంగీకరించం", "ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలి" అంటూ నినాదాలు చేశారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం శాంతియుతంగా ముగిసినప్పటికీ,కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు మెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ పేరును తొలగించే కుట్రలను మానుకోవాలి


## - మణుగూరులో ఎమ్మెల్యే పాయం నిరసన ఆందోళన

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20:





మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మాగాంధీ గ పేరును తొలగించే కుట్రలకుమానుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ఆందోళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో దేశ పిత మహాత్మా గాంధీ పేరును తొలగించి వికసిత్ భారత్ జి.రామ్.జి అనే కొత్త పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టేలా బీజేపీ చేస్తున్న ప్రజావ్యతిరేక, రాజ్యాంగ విరుద్ధ కుట్ర పూరిత విధానాలకు నిరసనగా ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకునిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ గారి పేరును పేదల ఉపాధికి భరోసా ఇచ్చే పథకం నుంచి తొలగించడం కేవలం ఒక పేరు మార్పు కాదు అది దేశ చరిత్రను, విలువలను, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసే బీజేపీ కుట్రకు



నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల పక్షానే నిలబడిందని, జాతీయ ఉపాధి హామీ పథకం అనేది కోట్లాది గ్రామీణ కుటుంబాలకు జీవనాధారమని గుర్తు చేస్తూ, ఈ పథకాన్ని తీసుకొచ్చినది కాంగ్రెస్ పార్టీనే అని దాని ఆత్మను గాంధీ గారి పేరును కాపాడటమే కాంగ్రెస్ శ్రేణుల బాధ్యత అని స్పష్టం చేశారు. గాంధీ ఆలోచనలు అమరమైనవి పేదల హక్కులపై కుట్రలకు కాంగ్రెస్ అడ్డుకట్ట రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం కాంగ్రెస్ పోరాటం గాంధీ పేరును చెరిపివేయాలని చూసేవారికి కాంగ్రెస్ పార్టీ పోరాటంతోనే సమాధానం చెబుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు మండల మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య , మండల మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా , మాజీ సర్పంచ్ కాటబోయిన నాగేశ్వరావు , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐతనబోయిన సతీష్ , సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలకలగూడెంలో డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు

**అశ్వాపురం,ప్రభాతవార్త డిసెంబర్ 21:** లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ వారి ఆధ్వర్యంలో ఈరోజు అనగా ఆదివారం డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు మరియు బీపీ పరీక్షలు ఇతర సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. అశ్వాపురం మండల కేంద్రం నుంచి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో గల మారుమూల అటవీ ప్రాంతమైన ఎలకలగూడెంలో గిరిజనులు షుగర్ వ్యాధి పట్ల సరైన అవగాహన లేక సరైన ఆహారపు అలవాట్లు మరియు వ్యాయామం లేక పదిలో ఐదు మందికి షుగర్ వ్యాధి స్క్రీనింగ్ లో కనబడుతున్నదని,ఈ విషయం పై లయన్స్ క్లబ్ అశ్వాపురం ప్రెసిడెంట్ సత్య ప్రకాష్ బాధితులకు అవగాహన కల్పించారు. అనంతరం అవసరమైన వారికి మందులు ఉచితంగా సరఫరా చేసి షుగర్ వ్యాధిగ్రస్తులు మరియు బీపీ ఉన్నవారు వారి యొక్క ఆహారపు అలవాట్లు జీవన విధానం ఒక క్రమ పద్ధతిలో ఉండేటట్లు చూసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పూరి గుడిసెలలో ఉండే వారికి దోమతెరలు పంపిణీ చేయడానికి ఒక ఎనిమిది మంది కుటుంబాలను ఎంపిక చేశారు.ఈ మెడికల్ క్యాంపు పట్ల ప్రజలు తమ సంతృప్తిని వ్యక్తం చేసి లయన్స్ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు జరిగిన క్యాంపులో సుమారు వందమంది వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

బూర్గంపహాడ్ ,డిసెంబర్ 22, ప్రభాతవార్త:



నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైయస్ అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 21:** మండల పరిధిలో గల మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్ళు ప్రధాన రహదారి పై బి జి కొత్తూరు స్టేజి వద్ద అశ్వాపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేసి వారికి తగు సూచనలు చేశారు.ప్రతి ఒక్క వాహనదారుడు సరైన పత్రాలను కలిగి ఉండాలని అదేవిధంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని.మద్యం మత్తులో వాహనాలను నడపకూడదని తెలిపారు ఆయనతోపాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# టిడిపి మండల అధ్యక్షులు గా పుట్టా ఉపేందర్ యాదవ్

**- ప్రధాన కార్యదర్శిగా క్లింటు రోచ్**



**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** ఇల్లందు మండల టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు జరిగిన ఓటింగ్ లో అత్యధిక మెజార్టీ తో పుట్టా ఉపేందర్ యాదవ్ క్లింట్ రోచ్ అబ్బూర్ వరుగా రాష్ట్ర నాయకులు ఇమామ్ ఆధ్వర్యం లో టీడీపీ ఇల్లందు మండల కమిటీ ఎన్నిక నిర్వహించటం జరిగింది పుట్టా ఉపేందర్ యాదవ్ పెనల్ కి అత్యధిక మెజార్టీ ఉండటం తో పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ఇల్లందు మండల కమిటీని ప్రకటించారు అధ్యక్షులుగా పుట్టా ఉపేందర్ యాదవ్ ఉపాధ్యక్షులుగా గుళ్ళ మొగిలి ప్రధాన కార్య దర్శి గా క్లింటూ రొచ్ అర్గ నైజర్గా శ్రీనివారావు లత మోహనరావు తొలెం వెంకట స్వామి నూతాల పాటి వెంకటేశ్వర్లు దార్ల శ్రీనివాస్ కోత్వల శ్రీనివాస్ తది తరులు ఇల్లందు మండల కమిటీకి నియమించారు మమ్ములను నియమించినందుకు పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులుకి నందమూరి సుహాసిని గారికి నన్నూరి నర్సి రెడ్డి కి రాజు నాయక్ కి మాజీ ఎంఎల్ఏ బండి పుల్లయ్య కి మహుబూబాద్ పార్లమెంటు కన్వీనర్ కొండపల్లి రాంచందర్ రావు కి ప్రేమ్ చేంద్ కి ఇమామ్ కి పార్టీ లో ఉన్న పెద్దలు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు నమస్కారాలు తెలియ చేస్తున్నాం ఇల్లందు నియో జక వర్గం లో టిడిపి పార్టీని బలోపేతం చేస్తాం రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి పార్టీని అధికారంలోకి తీసుకురావటం కోసం మా వంతు కృషి చేస్తాం అని టిడిపి ఇల్లందు మండల అధ్యక్షులు పుట్టా ఉపేందర్ యాదవ్ అన్నారు

# కుల గణన రెమినేషన్ వెంటనే విడుదల చేయాలి. : టిపిటీఎఫ్



**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** కులగణన నిర్వహించి సంవత్సరం గడుస్తుంది సర్వేలో పాల్గొనిన ఎనిమినేటర్లకు, సూపర్వైజర్లకు, రెమ్యునేషన్ తక్షణమే విడుదల చేయాలి. కులగణన విజయవంతం కావడానికి ఉపాధ్యాయులు సూపర్వైజర్లు వారు ఎంతో శ్రమ కోర్చి విధులు నిర్వహించారు. అనంతరం వాటిని ఆన్లైన్ చేయుటకు ఉపాధ్యాయులను తాసిల్దార్ కార్యాలయం నందు వ్యక్తిగతంగా సర్వే చేసిన అటువంటి కుటుంబాల సర్వేను పరిశీలించి విజయవంతమైనందుకు తమ బాధ్యత నిర్వర్తించిన ఉపాధ్యాయులకు విధులను అంకితభావంతో కృషి చేసిన వారిని ప్రభుత్వం పట్టించుకోకుండా పారితోషం ఆలస్యం చేయడం ప్రభుత్వం తక్షణమే స్పందించి పారితోషకం విడుదల చేయాలని టిపిటీఎఫ్ ఇల్లందు మండల అధ్యక్షులు భూక్య వెంకట్రామ్ ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు గారు ప్రభుత్వాన్ని కోరారు. 2010 డీఎస్సికి ముందు నియమితులైన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలి మొదట నియామకము వారి విద్యా అర్హతను బట్టి నియమితులైనారు వారు దశాబ్దాల కాలం నుంచి విధులు నిర్వహిస్తూ వారిని పరీక్ష రాయాలని మానసికంగా వేధించడం సరైన చర్య కాదు విద్య హక్కు చట్టంలోని (23)2 సవరించి మినహాయింపు ఇవ్వాలని కోరడం జరిగింది. ప్రభుత్వం పి ఆర్ సి ని ప్రకటించ కుండ ఒక డి ఏ ఇచ్చి ఉపాధ్యాయులను మభ్యపెడుతుంది. ప్రభుత్వం వెంటనే డి ఎ లను మంజూరు చేయాలనిఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులను పరిష్కారానికి నిధులు విడుదల చేయాలని కోరారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ నిరసన

**- బిజెపి నిర్ణయం నిరంకుశత్వానికి నిదర్శనం**

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏఐసిసి మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి పిలుపు మేరకు ఇల్లందులో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇల్లందు గోవింద్ సెంటర్లో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ, దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కొనియాడారు. దేశంలో వలసలను నివారించి, ప్రతి పేదవాడికి పని కల్పించాలనే ఉన్నత ఆశయంతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరుతో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహాత్ముని పేరును పథకం నుండి తొలగించడం బిజెపి నిరంకుశత్వానికి పరాకాష్ట అని ఆయన మండిపడ్డారు.బిజెపిపై విమర్శల దాడికేంద్ర ప్రభుత్వం దేశ సంపదను సామాన్యులకు కాకుండా, కొంతమంది కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. దేశాన్ని బిజెపి పాలన నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని, అందరూ ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:ఈ నిరసన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాంమహేష్, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, టౌన్ మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప పాల్గొన్నారు. అలాగే నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, సుదర్శన్ కోరి, జాఫర్, ఎట్టి హరికృష్ణ, బండి ఆనంద్, ఇబ్రహీం, జగన్నాధం, పింగళి నరేష్, వప్పా వెంకటేశ్వరరావు మరియు పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాళ్లపాయి అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది..

**- టీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు**



**ములకలపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త :** ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం పొగళ్లపల్లిలోని తన స్వగృహంలో తాళ్లపాయి గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం సుజాత ఉదయ్ దంపతులను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పంచాయతీ పరిధిలోని ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని, గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తాళ్లపాయి పంచాయతీ ప్రగతి పథంలో పయనించేందుకు తన వంతు సహకారాన్ని ఎల్లవేళలా అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వార్డు సభ్యులు కొండ్రు రవి, కనితి బుల్లిబాబు, మడకం రాఘవమ్మలను ఆయన సన్మానించారు. అనంతరం సర్పంచులు గడ్డం సుజాత, తుర్రం శ్రీను కలిసి తాండ్ర వెంకటేశ్వరరావును శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు తాండ్ర బుచ్చిబాబు, కొండ్రు సుందర్ రావు, మాజీ వైస్ ఎంపీపీ పుల్లారావు, ఇనుగంటి రాము, మడకం రమేష్, సోడే సాయి, కొమ్మురాజు శ్రీను, పురేటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన యోధుడు ఏపూరి బ్రహ్మం

- కార్మిక వర్గానికి అండగా ఉన్నదే కమ్యూనిజం
- మావోయిస్టులను చంపినంత మాత్రాన వారి సిద్ధాంతాలు పోవు



**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు నిలబడిన అసలైన కమ్యూనిస్టు ఏపూరి బ్రహ్మం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం ఇల్లందు పట్టణంలోని జెకె కాలనీ వద్ద ఏపూరి బ్రహ్మం మొదటి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన స్థూప ఆవిష్కరణ కార్యక్రమం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే. సారయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ ఇల్లందు ప్రాంతంలో ఏపూరి బ్రహ్మం పట్టుదల, ప్రేమ, పోరాట పటిమ కలిగిన నాయకుడని తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల నిబద్ధతతో పనిచేశారని తెలిపారు. కమ్యూనిస్టు అనేవాడు ఒక్కడు ఉన్నా సరే నిజాయితీగా ఉండి ఆ పార్టీ కృషికి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. కమ్యూనిస్టుల పట్ల అభిమానం, విశ్వసనీయత ఉన్న దానిని మనం ఒట్లగా మల్చలేకపోతున్నామని అన్నారు. కార్మిక వర్గానికి అండగా ఉన్నది కమ్యూనిస్టులు మాత్రమేనని, నాడు సంఘటిత రంగంలో కార్మికులు, నేడు అసంఘటిత రంగ కార్మికులుగా మారారని వారి అభిరుచికి తగ్గట్టుగా కమ్యూనిస్టులు మారి వారిని కమ్యూనిజం వైపు నడిపించాలన్నారు. 2026 మార్చి 31 వరకు మావోయిస్టు లందరిని అంతం చేస్తానని ప్రకటించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా మావోయిస్టులను మాత్రమే చంపగలడని ప్రజల గుండెల్లో ఉన్న వారి మావోయిజం చంపలేడన్నారు. కమ్యూనిస్టు పార్టీలు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కమ్యూనిస్టు ఉనికిని కాపాడుకోవాలన్నారు. దేశంలో కమ్యూనిస్టులు మాత్రమే పేద ప్రజల కోసం పోరాడి వారి హక్కులను కాపాడారని ఆదర్శ కమ్యూనిస్టులు పోరాట చరిత్ర భావితరాలకు తెలియాలన్నారు. ప్రస్తుతం భారతదేశంలో బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని, దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతుందని, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ బడా పారిశ్రామికవేత్తలకు అప్పగించి కార్మికుల మోసం చేస్తుందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా రైతులకు ఇబ్బందులకు గురిచేస్తుందని, రైతులకు యూరియా సరైన సమయానికి అందించకుండా ఎన్నో ఇబ్బందులకు గురిచేసింది అన్నారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి విజయ పార్థసారథి, రాష్ట్ర నాయకులు పోటు కళావతి, ఏపూరి లతా దేవి, ముత్యాల విశ్వనాథం, తాటి వెంకటేశ్వరరావు, సింగు నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, మండల పట్టణ కార్యదర్శులు బొప్పిశెట్టి సత్యనారాయణ, బాస శ్రీనివాసరావు, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం....

### గూడురుపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం....

ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవార్త

తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని గూడురుపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం పార్టీ మండల నాయకులు అల్లివెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా



కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ అంటేనే అభివృద్ధికి మారుపేరని తెలిపారు. గత పదేళ్లలో రాష్ట్రంలో, పాలేరు నియోజకవర్గంలో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసినట్లు తెలిపారు. ఇప్పటికీ పార్టీ అధినేకేసీఆర్ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్ట్ లు పూర్తి కాలేదని తక్షణమే పనులు పూర్తి చేసిరైతులకు సాగునీరందించాలని పేర్కొన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజపక్షాన నిలబడి పోరాటం చేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని తెలిపారు. రాబోయే రోజుల్లోపార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు ఐక్యంగా ఉండి కృషి చేయాలని తెలిపారు. అనంతరంపలు పార్టీల నుండి బీఆర్ఎస్ లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పిఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు గోపాల్, అల్లిక వెంకటరమణి, ఉన్నం బ్రహ్మయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సహకారం అందేలా చేస్తా

### పాత్రికేయున్ని పరామర్శించిన జారె

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందేలా కృషిచేస్తానని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాణ పేర్కొన్నారు. హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో అశ్వారావుపేట నియోజకవర్గానికి



చెందిన వివిధ గ్రామాల అనారోగ్య బాధితులు చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం ఆసుపత్రిని సందర్శించి వారిని పరామర్శించారు. అశ్వారావుపేట పాత్రికేయుడు గిరిబాబు చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించి ధ్కెర్యం చెప్పారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. అలాగే త్వరగా కోలుకుని ఆరోగ్యంగా ఇంటికి చేరాలని ఆకాంక్షి ంచారు. అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం తనకు అత్యంత ప్రాధాన్యమని అవసరమైన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండటమే తన బాధ్యతని ఈ సందర్భంగా జారె తెలిపారు.

## మహాత్మగాంధీ పేరు మార్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

గాంధీ పేరుతో కొనసాగుతున్న ఉపాధిహామీ పథకాన్ని దెబ్బతీయాలని కేంద్రం మహాత్మగాంధీ పేరు మార్పుకు పూనుకుందని దీనికి వ్యతిరేకంగా



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. టిపిసిసి, డిసిసి ఆదేశాల మేరకు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వెంటనే వెనక్కితీసుకోవాలని, మహాత్మగాంధీ పేరుతోఉన్న పథకాలను యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మ రాంబాబు, సుంకవల్లి వీరభద్రం, చిన్నశెట్టి సత్యనారాయణ, బండారు మహేష్, అల్లాడి రామారావు, ఆకుల శ్రీను, తగరం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన వగ్గెల పూజ

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ ఆదివారం మండలంలో పర్యటించారు. ఈ క్రమంలో ఇటీవల వినాయకపురం, నారాయణపురం పంచాయతీల నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు దబ్బతోగుకు చెందిన కొవ్వసి దీవెన, సూరంపాలెంకు చెందిన నారం అనురాధలను వారి నివాసాలకు వెళ్ళి పరామర్శించారు. గెలుపు ఓటుములు సహజం అని, బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ధైర్యాన్ని చెప్పారు. వార్డు సభ్యులుగా గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నమ, చందా లక్షి ్మనర్సయ్య, దుర్గమ్మ, తుంపటి రమేష్, జక్కుల రాంబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.






## పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

దమ్మపేట రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త :

ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా రూ :10 వేల నగదును దమ్మపేట చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు పోతినేని వెంకట్రావు అందించారు. ఆదివారం మండల పరిధిలోని



మందలపల్లి లోని చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని ఈలప్రోలు ఈశ్వర సాయిరాం, మేక భార్గవ్, మల్లెంపల్లి చందన్, వల్లభనేని సాహితి, పునుకొల్లు రిషిత లకు ఒక్కొక్కరికి రూ :10000 వేల చొప్పున రూ :50 వేల రూపాయలను అందించారు. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ చౌదరి వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యనభ్యసించి ఆర్థికంగా ఉన్నత స్థితిలో నిలబడాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో గడ్డిపాటి సత్యం, యర్ర వసంతం, వజ్జా శ్రీనివాసరావు, అల్లాడ రమాదేవి, కొంక శ్రీనివాసరావు, యలమర్తి కిషోర్ కుమార్, బొల్ల మోహన్ రావు, పెనికల పాటి కృష్ణయ్య, హరి నాయుడు, వారు పారుపల్లి భద్రం, తూమటి మల్లేశ్వరరావు, పారుపల్లి రజిని , ఈల ప్రోలు కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గాంబిక ఆలయంలో బిఆర్ఎస్ నాయకుల పూజలు

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వన దుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి(గంగానమ్మ) తల్లి అమ్మవారిని బిఆర్ఎస్ నాయకులు దర్శించుకొని పూజలు చేశారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ములకలపల్లి జెడ్పీటిసి సున్నం నాగమణి, వేదాంతపురం సర్పంచ్ తోట వెంకటమ్మ, ఉప సర్పంచ్ సంగీత వీర్రాజు, కాశీ కాలాస్త్రి, మాజీ సర్పంచ్ శివ శంకర ప్రసాద్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ తృతీయ కార్యవర్గ సమావేశం

దమ్మపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

దమ్మపేటలోని మల్లారం రైతువేదికలో జిల్లా ఆర్య వైశ్య తృతీయ సర్వ సభ్య సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశం దమ్మపేట మండలం ఆర్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రాంభద్రరావు అధ్యక్షతన, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్ సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఆర్య వైశ్య మహా సభ నాయకులు దారా రమేష్ మాట్లాడుతూ, ఆర్య వైశ్య సమాజం ఐక్యతతో ముందుకు సాగినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో యువత ముందుకు రావాలని సూచించారు. అలాగే ఆర్య వైశ్య మహా సభ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. మేము మా మానిఫెస్టోలో చెప్పినవిఅన్నీ, చెప్పనవి కూడా చేశామని తెలిపారు. దమ్మపేటలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ శాశ్వత సభ్యత్వాలు పెంచాలని కోరారు. అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆర్య వైశ్య మహా సభను గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయడం తమ ప్రధాన లక్ష ్యమని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, యువజన విభాగం, మహిళా విభాగాలను క్రియాశీలకంగా పనిచేయించే దిశగా తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్య వైశ్య మహా సభ జిల్లా ప్రధాన కార్య దర్శి యెలుగిరి నగేష్, శీమకుర్తి శ్రీనివాసరావు, శీమకుర్తి తాత శ్రీనివాస్, పెండ్యాల విజయ భాస్కర్, యెలుగూరి నగేష్ కుమార్, దారా ధీరజ్, సుభాషిణి, నరేంద్రుల శిరీష, పసుమర్తి కుసుమాంబ, రోహిణి, హేమంత్, సాయికుమార్, కంచర్ల వాసు వెంకటేశ్వరావు, వెంకట రామారావు, ప్రదీప్, వినోద్, పోసి, సాయి తదితరులు పాల్గొన్నారు.



# పల్లె సారధులకు సమస్యల స్వాగతం

.మొదటి సారులుగా గెలిచిన వారిలో..అత్యధికులు కొత్తవారే..

**పాలన అనుభవం..రాజకీయ నేపథ్యం లేని వారే..**

**ప్రజల నమ్మకాన్ని ఎలా నిలబెట్టుకుంటారో...?**

**పంచాయతీలలో నేటి నుంచే కొలువు దీరనున్న కొత్త పాలక వర్గాలు.**

ఏన్కూరు, డిసెంబర్ 21, ప్రభాతవార

:దీర్ఘకాలికంగా గ్రామాలలో సర్పంచ్ పాలకమండలి పరిపాలన లేకపోవడంతో గ్రామాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయి.తెలంగాణ పంచాయతీ రా జ్ చట్టం ప్రకారం గ్రామాలలో గ్రామ సర్పంచులు.. పాలకమండలి సభ్యులు.. గ్రామాల అభివృద్ధిలో కీలక భాగస్వామ్యంగా కానున్నారు.గత సర్పం చులు.. పాలక మండల సభ్యులు పదవి కాలం ముగిసిన దగ్గర నుండి..గ్రామాలలో సరియైన పరిపాలన లేకపోవడం..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే గ్రాంట్లు..అ భివృద్ధి పథకాలకు ఇచ్చే నిధులు..ఆగిపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుం టుపడింది.గ్రామపంచాయతీలకు కొత్త సర్పంచులు వారికి గ్రామాలలో అనేక సమస్యలతో పాటు అభివృద్ధి పనులు..కేంద్రరాష్ట్ర సంక్షేమ పథకాలను అ మలు పరచడంలో కీలకము కానున్నారు.సర్పంచ్..పాలకమండలి ఆధ్వర్యం లో గ్రామాల అభివృద్ధి రేఖలు మారనున్నాయి.పల్లె పోరు ముగిసింది..రేపటి నుంచి కొత్తపంచాయతీ పాలకవర్గాలు కొలువు దీరనున్నాయి.నూతన సర్పం చుల పాలన అందుబాటులోకి రానున్నది.అయితే ఈసారి గెలుపొందిన అ త్యధికంగా కొత్త వారే ఉన్నారు.పాలన అనుభవం..రాజకీయ నేపథ్యము లే ని వారే ఎక్కువ.మరోవైపు ఎన్నికల ప్రచారంలో గ్రామాలను అభివృద్ధి చేస్తా మని..అన్ని సమస్యలను పరిష్కరిస్తామని అనేక హామీలు ఇచ్చారు.ప్రస్తుత ము ఏ గ్రామంలో చూసినా..ఎక్కడ సమస్యలు అక్కడే పేరుకుపోయాయి.వా రు ప్రజలు నమ్మకాన్ని ఎలా నిలబెట్టుకునేలా పాలన చేస్తారన్నది సర్వత్ర



చ ర్చ నియాంశముగా మారింది.ఈ క్రమంలో వారికి పల్లెపాలన సవాలుగా మా రనున్నది. గ్రామాలకు నిలిచిన నిధులు..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తాయి.కేం ద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం ద్వారా..రాష్ట్రము నుంచి రాష్ట్ర ఆర్థిక సంఘ ము గ్రామాలలోని జనాభా దామాషా ప్రకారం నిధులను కేటాయిస్తాయి.గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో గత రెండు ఏళ్లుగా ఈనిధులు ఆగిపోయాయి.నయా పైసా లేకపోవడంతో ఎలాంటి అభివృద్ధి పనులు చేయ లేని పరిస్థితి గ్రామాలలో నెలకొంది. అత్యవసర పనులను గ్రామపంచాయతీ కార్యదర్శు లు అప్పులు చేసి చేపట్టారు.దీంతో గ్రామాలలో నిలిచిపోయిన ప నులతో పాటు..పేరుకుపోయిన బిల్లులు..ఇతర పనులు నూతనంగా గెలు పొందిన సర్పంచులకు సవాల్ గా మారనున్నాయి.రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రె స్ ప్రభుత్వం రెండేండ్లు పూర్తయిన నేటికీ గ్రామీణ ప్రాంతాలకు రూపాయలు విడుదల చేయలేదు. (నేడు)సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్న స ర్పంచులకు ఇది పెద్ద సవాల్ గా మారనుంది. గ్రామాల అభివృద్ధి గాలికి..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండేండ్లు పూర్తయినా గ్రామాలలో ఎక్కడ అభివృద్ధి పనులు చేపట్టలేదు.గ్రామాలకు రావలసిన నిధులను పూ ర్తిగా నిలిపివేసింది.దీంతో గ్రామాల అభివృద్ధి కోసం గ్రామపంచాయతీ కార్య దర్శులు అప్పులు చేసి మోలిక వసతులు కల్పించారు. గ్రామపంచాయతీ కా ర్యదర్శులు పెట్టిన ఖర్చులను ఇప్పటికీ సర్కార్ వాటిని చెల్లించలేదు. హామీల అమలు..కత్తి మీద సామే..గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు..పాలకమండలి సభ్యులకు.. గ్రామాలు స్వాగతం పలుకుతూనే..వివిధ సమస్యలకు కూడా స్వాగతం పల కనున్నాయి.రెండు ఏండ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావలసిన నిధు లు నిలిచిపోవడంతో ఎక్కడ సమస్యలు అక్కడే పేరుకుపోయాయి.పారిశు ద్ధం..త్రాగునీటి సరఫరా..వీధి దీపాల నిర్వహణ సైతం చేపట్టలేని పరిస్థితి.. నెలకొన్నది.గ్రామపంచాయతీలలో ఉన్న ట్రాక్టర్లకు కిస్తీలను రెండు ఏండ్లుగా క ట్టడం లేదు.కరెంట్ బిల్లులు కూడా పెను భారంగా మారాయి.నీటి సరఫరాకు సంబంధించి మోటార్ల మరమ్మతులకు సంబంధించిన బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి.ప్రధానంగా డ్రైనేజీలను శుభ్రం చేయలేని దుస్థితి.వీటిని పరిష్కరిం చడం కొత్త సర్పంచులకు సవాలుగా మారనున్నది.అలాగే ఎన్నికల సందర్భం గా గ్రామాలలో అన్నిచోట్ల సీసీ రోడ్లతోపాటు..తదితర మోలిక వసతులు కల్పి స్తామని హామీలు నిచ్చారు. కోతులు బెడద వంటి సమస్యలు సర్పంచులకు దర్శనమిస్తున్నాయి.నిధుల కొరతతో చిన్నపాటి సమస్యలే పరిష్కరిం చలేని పరిస్థితి ఉండగా..హామీల అమలు వారికి కత్తి మీద సాముగానే మారనున్న దనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టే సర్పం చులు..పాలకమండలి సభ్యులు..స్థానిక రాజకీయాలతో సంబంధం లేకుండా గ్రామ ప్రజలం దరినీ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ గ్రామాలప్రజలు కల్పిం చిన అవకాశాన్ని సద్వి నియోగం చేస్తూ తమ పదవి కాలంలో గ్రామా రూపు రేఖలు మార్చాలని.. గ్రామప్రజలను మరింత అభివృద్ధి పథకంలో తీసుకుపోవా లని వారిని మనస్ఫూర్తిగా అభినందించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఆ కాంక్షిద్దాం.





## అయ్యప్ప స్వాముల ఇరుముడి



కారేపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాల ధారణ వేసిన అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం భాగ్యనగర్ తండా రామాలయం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వాములు భజనలు ప్రత్యేక పూజల తోపాటు అయ్యప్ప నామస్మరణ తో మారుమ్రోగింది. ఇరుముడులు తిలకించటానికి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలంపల్లి సర్పంచ్ ధరావత్ హేమలత మాట్లాడుతూ యువత దైవ మార్గంలో నడవడం ఎంతో శుభ పరిణామం అని ప్రతి సంవత్సరము అయ్యప్ప మండల ధరించి దైవభక్తిని చాటుతున్న యువతకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ అయ్యప్ప స్వాములు మోతిలాల్ ఏఈ స్వామి డాక్టర్ బాలాజీ స్వామి వీరన్న స్వామి వార్డు మెంబర్ మహేష్ నవీన్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలి





కారేపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

మహిళలకు ప్రధానంగా ఐరన్ లోపంతోనే రక్తహీనత సంభవించి తరచుగా అనారోగ్యానికి గురవుతారని సి విటమిన్ ను తీసుకోవాలని పదవి విరమణ పొందిన సిహెచ్ఓ రామకుమారి అన్నారు. ని పేరుపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వింటర్ క్యాంప్ నందు ఆదివారం రిటైర్డ్ సిహెచ్ఓ ఆరోగ్యమే మహాభాగ్యం అనే అంశంపై రక్తహీనత గురించి మాట్లాడుతూరక్తహీనత అంటే శరీరంలో ఆక్సిజన్ను సమర్థవంతంగా రవాణా చేయడానికి తగినంత ఎర్ర రక్త కణాలు లేదా హిమోగ్లోబిన్ లేకపోవడం అన్నారు. ఇది మిమ్మల్ని అలసిపోయినట్లు, బలహీనంగా ఊపిరి ఆడకపోవ డానికి కారణమవుతుందని తెలిపారు. అనేక రకాల రక్తహీనతలు ఉన్నా ఇనుము లోపం వల్ల కలిగే రక్తహీనత ముఖ్యంగా మహిళల్లో సర్వసాధా రణం. గా ఉంటుందన్నారు.విద్యార్థులు ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని, విటమిన్ సి ఉన్నఆహార పదార్థాలు తీసుకోవాలని, భోజనానికి ముందు తర్వాత కాఫీ టీ తాగరాదని, ఐరన్ మాత్రలు వాడటా నికి ముందు నులి పురుగుల నివారణ మాత్ర తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా వ్యక్తిగతం మరుగుదొడ్లు వాడాలని, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, భోజనానికి ముందు మల విసర్జన తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి ప్రోగ్రాం అధికారిని సుధారాణి రావూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రీకౌంటింగ్ కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అంజమ్మ ఫిర్యాదు

**19 బండిల్ కు ఒకటి మిస్ అయింది.**

**సమగ్ర దర్యాప్తు చేయాల్సిందే.**

ఏన్కూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

:మండల పరిధిలోని శ్రీ రామగిరి గ్రామపంచాయతీలో 17వ తేదీన జరిగిన మూడో విడత సర్పంచ్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో తీవ్ర అవకతవకులు చో టుచేసుకున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో నిలబడ్డ బండ్ల అంజమ్మ జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ ఎ న్నికల ఫలితాలపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ తక్షణమే రీకౌంటింగ్ జ రపాలని ఆమె కోరారు.వినతి పత్రంలో..అనేక విషయాలను ఆమె వెల్లడించా రు.కౌంటింగ్లో సమయంలో చివర మూడు విడతలు మిగిలి ఉండగానే..ఆర్ ఓ..టీ బ్రేకు ప్రకటించారని..ఆసమయంలో రిటర్నింగ్ అధికారి వ్యవహారంపై అనుమానాలు కలిగి ఉన్నాయని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు.అంతే కా కుండా ఇతర పార్టీకి చెందిన వ్యక్తి అయినా గ్రామపంచాయతీ గుమస్తా టీ ఇ వ్వడం కోసం కౌంటింగ్ హాల్లో రెండు..మూడుసార్లు ప్రవేశించడం జరిగిందని ఆమె తెలిపారు.కౌంటింగ్ దశలో తమకు19 బండిల్ ఉండగా..ప్రత్యర్థి అభ్య ర్థికి 18 బండిల్స్ మాత్రమే ఉన్నాయని..అదే సమయంలో కరెంటు సరఫరా తీసివేయడం జరిగిందని ఆమె ఆరోపించారు.అనంతరం తమ ఒక బండిల్ మాయమైనట్టు గుర్తించామని..తరువాత కౌంటింగ్ చేసేటప్పుడు కూడా రిజె క్ట్ అయిన బ్యాలెట్ పేపర్లను చూపించాలని ఎంత కోరినా గాని అధికారులు చూపించలేదని వినతి పత్రంలో ఆమె పేర్కొన్నారు.కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత రీకౌంటింగ్ కోరగా..5:00 గంటల లోపు మాత్రమే చేస్తాము..కానీ ఇ ప్పుడు 7:00 గంటల సమయంలో మేము చేయమని..నిర్ణీత సమయం దాటి పోయిందని..చెప్పి ఆర్ఓ నిరాకరించారని..మీరు ఏడు ఓట్లతో ఓడిపోయారు మీరు సంతకం చేయాలని ఆర్.ఓ మాపై ఒత్తిడి చేశారని ఆమె తెలిపారు.బ యటికి



వెళ్లాలంటే మీరు సంతకం చేయాలని ఆర్.ఓ..ఒత్తిడి తీసుకువచ్చార ని ఆమె ఆరోపించారు.నిర్ధాక్షణంగా మా చేత సంతకాలు పెట్టించారని ఆమె అన్నారు.కరెంటు నిలిచిన సమయంలో కౌంటింగ్ హాల్లో ఏదో తేడా జరిగింద ని అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది కూడా మాతో అన్నట్లు ఆమె తెలి పారు.ప్రతి వార్డుకు సంబంధించిన కౌంటింగ్ వివరాలు..సర్పంచ్ కౌంటింగ్ కు సంబంధించిన సమాచారం తమకు అందజేయలేదని పేరుకుంటూ..ఈ మొ త్తం వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి..రీకౌంటింగ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను బండ్ల అంజమ్మ కో రారు.ఈ విషయంపై కలెక్టర్ స్పందించి తగు న్యాయం చేయాలని ఆమె కోరారు.

## యూరియా పంపిణీ కి కొత్త డిజిటల్

నిబంధనలు.ఏన్కూరు,డిసెంబర్ 21, ప్రభాతవార్త :

రాష్ట్రంలో యూరియా పంపిణీ మరింత పారదర్శకంగా..నియంత్రితంగా ని ర్వహించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.యూరియా బుకింగ్ కోసం రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ ను( నేడు) 22వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నారు.ఈ యాప్ ద్వారా రైతులు ముందుగా బుకింగ్ చేసుకుంటేనే యూరియా బస్తాలు పొందే అవకాశం ఉంటుంది.అక్ర మ నిలవలు..బ్లాక్ మార్కెట్ ను అడ్డుకోవడం..నిజమైన రైతులకు ఎరువులు సకాలంలో అందేలా చేయడం ఈ విధానానికి ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పే రుకుంది.24 గంటలు నిబంధన..ఆలస్యం అయితే పరిమితులు యాప్ లో యూరియా బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల్లోగా సంబంధిత డీలర్ వద్ద కు వెళ్లి బస్తాలు తీసుకోవాల్సి ఉంటుంది.నిర్ణీత సమయములోగా వెళ్లకపో తే..అదే బుకింగ్ రద్దు అయినట్లుగా పరిగణించి మళ్లీ 15 రోజుల వరకు కొ త్తగా బుక్ చేసుకునే అవకాశం ఉండదు.అయితే రైతులు బుకింగ్ చేసిన ఒక గంట పూర్తయిన తర్వాత నుంచే యూరియా బస్తాలను తీసుకోవచ్చని అధి కారులు స్పష్టం చేశారు.దీని ద్వారా డీలర్ల వద్ద గందరగోళం తగ్గుతుందని.. సమయపాలన మెరుగుపడుతుందని..భావిస్తున్నారు.పంటల వారీగా యూ రియా లిమిట్లు కొత్త విధానంలో భాగంగా..ప్రభుత్వం పంటల ఆధారముగా యూరియా పరిమితులను కూడా నిర్ణయించింది.వరి పంటకు ఎకరాకు 2.5 బస్తాలు..మక్క ఇతర పంటలకు ఎకరాకు 3 బస్తాలు..మిర్చి పంటకు ఎకరా కు 5.బస్తాలు వరకు మాత్రమే యూరియా అందజేయనున్నారు.ఈ లిమిట్ల ద్వారా అవసరానికి మించిన వినియోగాన్ని నియంత్రించి..అందరికీ సమానం గా ఎరువులు అందేలా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.రైతులు యాప్ వాడక ముపై అవగాహన పెంచుకొని బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచి స్తోంది.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా పోలిశెట్టి..

సత్తుపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త:

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాతీయ కార్యవర్గ సమావేశం ఆదివారం శంషాబాద్ లో జరగగా ఈసమావేశంలో 2026 అంతర్జాతీయ అధ్యక్షులు సిద్ధా సూర్య ప్రకాష్ సత్తుపల్లి కి చెందిన పోలిశెట్టి శివకుమార్ ని ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్( మల్టిపుల్ )గా నియమించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గార్లపాటి శ్రీనివాసులు వైస్ ప్రెసిడెంట్ పిన్ ను అందజేశారు. ఈ సందర్భంగా పోలిశెట్టి శివకుమార్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా వాసవి క్లబ్ సంస్థ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ పదవి లభించినందుకు సంతోషంగా ఉంది అని మున్ముందు విశేషమైనటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, పట్టణ



ఆర్యవైశ్య అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్, వాసవి క్లబ్ అధ్యక్షులు షరాబు శివనాద్ ప్రభు, నీలాద్రి బోర్డు డైరెక్టర్ గంగిశెట్టి జగదీష్ కుమార్, జోన్ చైర్మన్ పోకూరి కృష్ణ ప్రసాద్, గుడిమెట్ల గాంధీ, కొత్తూరు ప్రభాకరరావు, గుండు ఉమా మహేశ్వరరావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ దారా మల్లిఖార్జునరావు, గుండు శ్రీనివాసరావు, ఆర్య వైశ్య కార్పొరేషన్ నియోజకవర్గ ఇన్చార్జిఅత్తులూరి పురుషోత్తమరావు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరుఉమామహేశ్వరరావు, వనమా వాసుదేవరావు, మల్లూరి అంకమ్మరాజు, ఏపూరి పురుషోత్తమరావు, వంటిపల్లి ఆదినారాయణ, గుడిమెట్ల ప్రసాద్, అడపా సత్యనారాయణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.




## మెజార్టీ సర్పంచులు కాంగ్రెస్ గెలుచుకున్నాం....

**- నియోజకవర్గ రాజకీయాలు కలుషితం చేసింది మీరే...**

**- మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే..**

సత్తుపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త :

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ సర్పంచులు గెలుచుకున్నారని, వాస్తవాలు తెలుసుకోకుండా అధికార పార్టీ వారు బెదిరింపులకు పాల్పడ్డారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద్ తీవ్రంగా ఖండించారు. క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు గుర్తించి నియోజకవర్గంలో అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలిపించుకున్నారని, బిఆర్ఎస్ కేవలం 40 సర్పంచ్ స్థానాలు మాత్రమే గెలుచుకున్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ సూచించారు. రాజకీయాల్లో దుందుడుకి వ్యవహారంగా వాస్తవాలకు దూరంగా మాట్లాడితే ప్రజలు విశ్వసించరని ఇకనైనా మాట్లాడటం నేర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యేకు ఆమె హితవు



పలికారు. ప్రశాంతంగా ఉన్న సత్తుపల్లి నియోజకవర్గాన్ని పేకాట, కోడిపందాలు, సైబర్ నేరాలు తో పిచ్చలవిడిగా చేసింది ఆయన టైం లో కాదా అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆరోపించారు. సైబర్ నేరాల ద్వారా వచ్చిన డబ్బులను విచ్చలవిడిగా గ్రామాల్లో పంచిపెట్టి గెలవాలని ప్రయత్నం చేశారని ఈ విషయాన్ని ప్రజలు తిప్పుకొట్టారని డాక్టర్ మట్ట గుర్తు చేశారు. పార్టీలకతీతంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ సర్పంచు అభ్యర్థులు ఎక్కువ స్థానాలు గెలుచుకోగలిగారని, త్వరలో పార్టీ సింబల్ పై జరగనున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చూద్దామని డాక్టర్ మట్ట దయానంద్ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివ వేణు,కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల కృష్ణయ్య, చల్లగుండ్ల నరసింహారావు, దొడ్డ శ్రీనివాసరావు, గాది చెన్నారావు, పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య రైతు నుంచి సర్పంచ్ స్థాయికి ఎదిగిన "వీరబాబు"...

**- జిల్లాస్థాయి అధికారిని "ఢీకొట్టిన" సామాన్య రైతు..**

**- నేడు సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయనున్న "వీరబాబు"**

సత్తుపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త:



గ్రామానికి సేవ చేయాలనే ఆలోచన తపన ఉంటే పదవులు హోదాలుతో పని లేదంటూసామాన్య రైతు కుటుంబంలో జన్మించిన కూసంపూడి వీరబాబు తుంబూరుగ్రామానికి చేసిన సేవ ఆయనకు సర్పంచ్ పదవి వరించింది అనుటలో అతిశయోక్తి లేదు. మూడు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న వీరబాబు కి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ తరపున సర్పంచ్ పదవికి పోటీ చేద్దామని ఉత్సాహంతో ఉన్నప్పటికీ, పార్టీ వీరబాబు నీ కాదని గ్రామానికి చెందిన రిటైర్డ్ జిల్లా స్థాయి సూపరెంట్ ఇంజనీర్ అయినా చీకటి చిట్టి రావుకు పార్టీ మద్దతు ఇవ్వటంతో వీరబాబు అనుచరులు కాంగ్రెస్ పార్టీ రెబల్గా నిలబెట్టారు. గ్రామపంచాయతీ ఎన్నికలు జరగకపోవడం తో రెండేళ్ల నుంచి గ్రామపంచాయతీలో ప్రజలకు అవసరమైన పనులు తన సొంత ఖర్చులతో చేసుకుంటూ వస్తున్న వీరబాబు కు అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు లభించడంతో విజయం సాధించగలిగారు. వారం రోజులుగా జరిగిన ఈ ప్రచారంలో జిల్లాస్థాయి రిటైర్డ్ ఉద్యోగి చిట్టి రావుకు అధికార పార్టీ అండ ఉండటంతో, రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీరబాబు ల కి మధ్య తీవ్ర పోటీ కొనసాగింది. ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావటం, జిల్లాస్థాయిలో ఆఫీసర్ ని ఓ సామాన్య రైతు ఢీకొట్టటం మామూలు విషయం కాదు. ఒక దశలో గ్రామంలో పోట పోటీగా ప్రచార ర్యాలీలు నిర్వహించే సమయంలో ఇరు వర్గాలు ఎదురుపడటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఘర్షణ వాతావరణం పరిస్థితులు రావడంతో పోలీసులు సైతం రంగప్రవేశం చేసి ఇరువర్గాల వారిని చదరగొట్టటం జరిగింది. వీరబాబు గ్రామంలో ప్రజలకు, గ్రామానికి అవసరమైన చేసే అభివృద్ధి పనులు గుర్తించిన తెలుగుదేశం, బిఆర్ఎస్ సిపిఐ, , పార్టీలు సైతం వీరబాబుకు తమ వంతు మద్దతు ప్రకటించడంతో విజయం వీరబాబు ను వరించింది. 10 వార్డుల గాను, 6వార్డులు వీరబాబు ప్యానల్ గెలుచుకోగా,2057 ఓట్లు పోల్ కాగా వీరబాబు 1096 ఓట్లు రాగా సమీప చిట్టి రావుకు 906 ఓట్లు వచ్చాయి. వీరబాబు నూట తొంభై ఓట్ల మెజార్టీతో ,ఆరు వార్డులు గెలుచుకొని సామాన్య రైతా మజాకా అనిపించాడు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు నూతన సర్పంచులుగా ఎన్నికైన వారు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సర్పంచ్ గా ఎన్నికైన కూసంపూడి వీరబాబు సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

**- జిల్లా వ్యాప్తంగా 7233 కేసులు పరిష్కారం**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

**- జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో 11 బెంచీలు ఏర్పాటు**

**- జాతీయ లోక్ అదాలత్‌కు అనూహ్య స్పందన**

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో ఆదివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 7233 కేసులు పరిష్కారం అయ్యాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. ఈ సందర్భంగా కక్షి దారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టుల్లో 11 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ సారి జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్య స్పందన లభించిందని తెలిపారు. రాజీమార్గంలో కేసుల పరిష్కారంకోసం కక్షి దారులు పెద్ద ఎత్తున ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇందుకు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు యంత్రాంగం చేసిన కృషిని కొనియాడారు. వివాదాన్ని సామరస్యంతో పరిష్కరించుకున్న కక్షి దారులకు అవార్డు అందజేసి అభినందించారు. రాజీమార్గమే రాజమార్గం అని.. చిన్న తగాదాలను లోక్ అదాలత్ లో పరిష్కరించుకుని స్నేహ పూర్వక వాతావరణంలో ఉండాలని కక్షి దారులకు సూచించారు. రాజీ మార్గమే



రాజమార్గమని కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశం కల్పిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ కేసు పరిష్కారమై అవార్డు పాస్ చేస్తే అది అంతిమ తీర్పు అవుతుందన్నారు. కక్షి దారులకు పులిహోర మంచినీటి సదుపాయమును ఎస్బిఐ వారి సౌజన్యంతో కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కె. కిరణ్ కుమార్ మెజిస్ట్రేట్ లు సుచరిత,రవికుమార్,వినయ్ కుమార్,ఎం.రాజమల్లు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జె. గోపికృష్ణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్ రావు ఆర్. రామారావు, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు, పోలీసు అధికారులు కక్షి దారులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వ్యాప్తంగా 7233 కేసులు పరిష్కారం...

**1. కొత్తగూడెం**

సివిల్ కేసులు 28, 16 మోటార్ వాహన ప్రమాద కేసులల లో 53లక్షల 40 వేల రూపాయలకు పరిష్కారం అయింది. క్రిమినల్ కేసులు 3661, పిఎల్ సి కేసులు : బ్యాంకు మరియు సైబర్ క్రైమ్ కేసులు: 230 కలిపి మొత్తం 3990 కేసులు పరిష్కారం అయ్యాయి.

**2. ఇల్లందు కోర్ట్ లో..**

సివిల్ కేసులు 10, క్రిమినల్ కేసులు 493, బ్యాంకు మరియు టెలిఫోన్ కేసులు 111 కలిపి మొత్తం 614 కేసులు పరిష్కారం అయ్యాయి.



**3. భద్రాచలం కోర్టులో...**

క్రిమినల్ కేసులు 1298, బ్యాంకు పి ఎల్ సి కేసులు 102, మొత్తం పరిష్కారమైన కేసులు : 1400

**4. మణుగూరు కోర్టులో**

## ఎంపీడీవో దుకాణ సముదాయాలకు 30న టెండర్లు స్వీకరణ.....

సత్తుపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త :

సత్తుపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని గల దుకాణ సముదాయాలకు ఈనెల 23వ తారీకు సీల్డ్ టెండర్ల దరఖాస్తులు స్వీకరణ జరగవలసినప్పటికీ అనివార్య కారణాలవల్ల షీల్డ్ టెండర్ల ఈనెల 30వ తారీఖు కి వాయిదా వేసినట్లు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు ఆదివారం పత్రికలకు తెలిపారు. ఆరోజు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు షీల్డ్ టెండర్స్ ను స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం మూడున్నర గంటలకు టెండర్ దారుల సమక్షంలో తెరవబడునని ఎంపీడీవో తెలిపారు.

# నేడు కొలువు దీరనున్న కొత్త సర్పంచ్ లు, వార్డు మెంబర్‌లు

**అందంగా ముస్తాబవుతున్న గ్రామ పంచాయతీ కార్యాలయాలు**

**రెండేళ్ళ తర్వాత గ్రామ పంచాయతీ కార్యాలయాలకు కొత్తక**

**కార్యాలయ బోర్డులో పాలకమండలి వివరాలు**

**విద్యుత్ కాంతులతో జిగేల్ మంటున్న వీధులు**

*నేలకొండపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

రెండేళ్ళ అనంతరం కొత్త పాలకులు కొలువుదీరనుండటంతో పల్లెల్లో సందడి నెలకొంది. నూతన పాలకవర్గంకు స్వాగతం పలికేందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయాలను రంగులు వేసి అందంగా ముస్తాబు చేస్తూ తీర్చిదిద్దుతున్నారు. గ్రామ పంచాయతీలకు కావాల్సి న ఫర్నిచర్ ఇతర సామగ్రిని సమకూరుస్తున్నారు. చాలా రోజుల తర్వాత గ్రామ పంచాయతీ కార్యాలయాలుకళకళలాడనున్నాయి. సోమవారం జరగనున్న సర్పంచ్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. పంచాయతీ కార్యాలయ భవనాలను సుందరీకరిస్తున్నారు. రంగులతో ముస్తాబు చేయించారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. నేలకొండపల్లి మండలంలో మొత్తం 32 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా పాలకవర్గం తమ పరిపాలనను ప్రారంభించేందుకు అనువుగా గ్రామ పంచాయతీ కార్యాలయాలను తీర్చిదిద్దుతున్నారు. భవనాలకు రంగులతో పాటు కొత్తగా కుర్చీలు, పాలకవర్గ సభ్యుల వివరాలను భవనాల గోడల పై రాయించారు. మండలం లోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల నందు నూతన సర్పంచ్ లుగా పదవీ బాధ్యతలు చేపడుతున్న వివిధ గ్రామాల సర్పంచ్ ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి శీలం వెంకటలక్ష్మి (బిఆర్ఎస్), ముజ్జుగూడెం బొడ్డు వసంత (కాంగ్రెస్ ), చెరువుమాదారం అమరగానియల్లయ్య (బిఆర్ఎస్ ), కొత్తకొత్తూరు మాలోతు కళావతి (కాంగ్రెస్), చెన్నారం బట్టపోతుల నాగమణి (కాంగ్రెస్ ), కొంగర మల్లెంపూడి కృష్ణకుమారి (ఇండిపెండెంట్), రామచంద్రాపురం దుద్దేల పవన్ (కాంగ్రెస్), రాజారాంపేట రాయపూడి రామారావు (కాంగ్రెస్), ఆరెగూడెంవడ్డే విశాల (ఇండిపెండెంట్), గువ్వలగూడెం రావెళ్ల జ్యోతి (కాంగ్రెస్), తిరుమలాపురంతండా కమదన ప్రవీణ్ (బిఆర్ఎస్), అమ్మగూడెం పొట్ట లక్ష్మి (ఇండిపెండెంట్), రాజేశ్వరపురం దండా రంగయ్య (బిఆర్ఎస్), సదాశివపురం పాలపాటి సురేష్ (కాంగ్రెస్), కొనాయిగూడెం కోటి సైదారెడ్డి (బిఆర్ఎస్), మూటాపురం ఏలూరు రామారావు (సిపిఎం), అనాసాగరం బొడ్డు రాంబాబు (సిపిఎం), భైరవునిపల్లి గుండపనేని లక్ష్మణరావు (కాంగ్రెస్), రాయగూడెం బోయిన వేణు (కాంగ్రెస్), కొరట్లగూడెం కొత్తపల్లి త్రివేణి (కాంగ్రెస్), సుర్దేపల్లి గరిడేపల్లి సుజాత (కాంగ్రెస్), బుద్దారం మేళ్లచెరువు సత్యం (కాంగ్రెస్), శంకరగిరితండా ధరావత్ సరోజినీ (బిఆర్ఎస్), బోదులబండ కట్టెకోల నాగార్జున (కాంగ్రెస్), పైనంపల్లి కుక్కల నరేష్ (కాంగ్రెస్), నాచేపల్లి మోనిక (కాంగ్రెస్), అప్పలనరసింహపురం మన్నే రాజేశ్వరి (కాంగ్రెస్), మంగ్రాజుపల్లి లావూరి కోటేశ్వరరావు (కాంగ్రెస్), మంగాపురంతండా ధీరావత్ అశోకరాణి (కాంగ్రెస్), ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు సంబంధించిఆచార్లగూడెం కొలికపొంగు ఉప్పలమ్మ (కాంగ్రెస్), అజయ్ తండా తేజవత్ శివాజీ (కాంగ్రెస్), కట్టుకాచారం నెల్లూరి మోహన్ రావు (కాంగ్రెస్)లు గ్రామ సర్పంచులుగా సోమవారం పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వీరితో పాటు ఆయా గ్రామాల ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్ లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొత్తగా గ్రామ పంచాయతీలలో బాధ్యతలు చేపట్టనున్న నూతన పాలకవర్గాల పై ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. గ్రామాలలో అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని, తమ సమస్యలు తీరుతాయనే ప్రజలలో విశ్వాసం కన్పిస్తుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంగా స్పెషల్ ఆఫీసర్ ల పాలన కొనసాగిస్తూ వచ్చిన నేపథ్యంలో కొత్త పాలకవర్గం పై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. పల్లెలు కూడా అభివృద్ధి పథంలో పయనించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ దిశగా సర్కారు ప్రణాళికలు సిద్ధం చేసింది. గ్రామాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించనుంది. గ్రామ సర్పంచ్ ల ప్రధాన బాధ్యతలు ఇవే. గ్రామంలోని ప్రజలకు సురక్షి త నీరు అందించడం గ్రామ పంచాయతీ ప్రధాన కర్తవ్యం. అనేక వ్యాధులకు కలుషిత నీరే ప్రధాన కారణంగా ఉంటుంది. ప్రతి గడపకు సురక్షి తమైన నీరందించేలా కృషి చేయాలి. మిషన్ భగీరథ ట్యాంకులను శుభ్రం చేయడం, పైపుల లికేజీ వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. అందుకు చెత్త, చెదారం తొలగించడం వంటి నిర్వహణతో పాటు డ్రైనేజీల్లో మురుగు సజావుగా సాగేలా చూడాలి. గ్రామాల్లో అందరికీ ఏదో ఓ రకంగా ఉపాధి లభించేలా ప్రయత్నించాలి. ఇందుకోసం ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు జరిగేలా చేయడం, విద్య పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వసతులు లేని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేయాలి. పల్లెల్లోనే విద్యార్థులకు శారీరక శ్రమకు క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలి. గ్రామంలో ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉండేలా చూడాలి. అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు, ప్రజలకు ప్రాథమిక వైద్యం అందే ఏర్పాట్లు చేయాలి. ప్రతీ నెల గ్రామ పంచాయతీ సమావేశం, రెండు నెలలకోసారి తప్పనిసరిగా గ్రామసభ నిర్వహించాలి. ప్రజా సమస్యలు అందులో విస్తృతంగా చర్చించాలి. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మన్ననలను సంపూర్ణంగా పొందుతారని ప్రజలు ఆశిస్తున్నారు.



## కొలువు దీరనున్న కొత్త సర్పంచులు..

**సమస్యలతో స్వాగతం పలుకుతున్న గ్రామాలు**

**రెండేండ్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో పల్లెలు**

**నూతనోత్సాహంతో ఉరుకులు,**

**పరుగులు అభివృద్ధే అజెండాగా ముందుకెళ్లాలని పలువురి సూచన**

*కూసుమంచి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :*

గ్రామ పంచాయతీల్లో కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లు మొదటిసారిగా విధులు నిర్వహించేందుకు నేడు గ్రామ పంచాయతీల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కూసుమంచి మండలవ్యాప్తంగా 41 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ నెల 17న మూడోదఫా పంచాయతీ ఎన్నికలు నిర్వహించగా మొదటి దఫా, రెండో దఫాలలో కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు నెంబర్లతో గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్లు నేడు ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులకు గ్రామాల్లో అనేక సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. సర్పంచుల కాలం ముగిసి నప్పటినుండి నేటివరకు రెండేండ్లుగా పంచాయతీలు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. పంచాయతీలకు నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో గ్రామాలు అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉన్నాయి. ఇప్పుడున్న పరిస్థితిలో సమస్యలు సర్పంచులకు తలనొప్పిగా మారనున్నాయి. కొన్ని పంచాయతీల్లో గత సర్పంచుల కాలంలో బోరు పంపులు, వీధిదీపాలు, తదితర వాటికోసం చేసిన అప్పులు, బిల్లులు రాకపోవడంతో అవి షాపుల్లో పెండింగులో ఉన్నాయి. ఇప్పుడున్న పరిస్థితిలో పంచాయతీల్లో నిధులు జీరో ఉండడంతో కనీసం ఫర్నీచర్ కొందామన్న డబ్బులు లేని పరిస్థితి నెలకొంది. నూతనోత్సాహంతో ఉన్న సర్పంచులు మండలంలో కొందరు తమ మార్క్ చూపించుకోవాలని తహతహలాడుతున్నారు. ఇప్పటికే పంచాయతీ కార్యాలయాలను రంగులు అద్ది అందంగా అలంకరింపచేశారు. రంగురంగుల లైటింగ్ ఏర్పాటు చేసి జిగేల్ మనే కాంతులతో ముస్తాబు చేశారు. నేడు (సోమవారం) నిర్ణయించిన సమయాలలో మండలవ్యాప్తంగా సర్పంచ్ లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.







## సర్పంచ్ వేతనం రూ.6,500లుఎన్నికల్లో రూ.లక్షల్లో ఖర్చుఅయినా.. పోటీపై ఆసక్తి

*నేలకొండపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

గ్రామ సర్పంచ్ గా పోటీ చేసేందుకు పెద్దసంఖ్యలో ఆశావహులు ఉత్సాహపడుతుంటారు. ఎందుకంటే ఆ పదవి గ్రామంలో ప్రథమ పౌరుడు, పౌరురాలుగా గుర్తింపును ఇస్తుందని భావన. ఆ పదవిని కొందరు స్టేటస్ సింబల్ గా కూడా భావిస్తుంటారు. ఈ పదవిని పొందేందుకు రూ.లక్షల్లో ఖర్చు చేసేందుకు సైతం వెనుకాడడం లేదు. పంచాయతీ ఎన్నికల




నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ఉత్సాహం, గెలిచేందుకు చేస్తున్న ఖర్చును చూసి ప్రజలు సర్పంచ్ కు ఎంత వేతనం వస్తుంది..? ఆ పదవికి ఎంత ఆదాయం ఉంటుంది..? ఎందుకు అంతగా ఖర్చు చేస్తున్నారని అనుకోవడం సహజమే. కాగా, రూ. లక్షల్లో ఖర్చు చేసి ఒక్కొక్కరిని బతిమిలాడి, సర్పంచ్ గా గెలిస్తే వారికి నెలకు వచ్చే వేతనం ఎంతో తెలుసా..? కేవలం రూ.6,500లు మాత్రమే. ఈ వేతనం కూడా ప్రతినెలా అందే అవకాశం ఉండదు. ఎప్పుడో ప్రభుత్వం గ్రాంటు విడుదలైన సమయం లోనే తీసుకునే అవకాశం ఉంటుంది. అయితే, గ్రామ పంచాయతీ వ్యవస్థ ఏర్పడిన తొలినాళ్లలో సర్పంచ్ లకు వేతనాలు ఉండేవి కావు. 1992 నుంచే చిన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ కు రూ.600లు, మేజర్ గ్రామ పంచాయతీల సర్పంచ్ కు రూ.1000లు మాత్రమే గౌరవ వేతంగా ఇచ్చేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సీఎంగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2015 ఏప్రిల్ 1 నుంచి సర్పంచ్ లకు వేతనం రూ.5 వేలకు పెంచారు. ఆ తర్వాత 2021లో రూ.6,500లకు పెంచారు. ఇంతవరకు బాగానే ఉన్నా 2018 తర్వాత నుంచి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసినా ప్రభుత్వ బిల్లులు చెల్లించడంలేదు. ఏళ్ల తరబడి బిల్లులు పెండింగ్ లో ఉండడంతో ఆదాయం లభించక అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నట్లు పలువురు మాజీ సర్పంచ్ లు వాపోతున్నారు.

## ఘనంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

*ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవార్త*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడైన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఆదివారం జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి వీరాభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కుక్కల కవిత కలపాల రాజు కలపాల సునీత కుక్కల వీరబాబు త్రివేణి దారెల్లి రాంబాబు సుమన శ్రీ జానకి సౌమ్యశ్రీ శ్రీ హాసిని మాతంగి రాజు తదితరులు పాల్గొన్నారు



# అపజయాలను గుణపాఠంగా మల్చుకొని విజయాలకు సోపానంగా ఎదగాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**విజయవంతంగా ముగిసిన సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ ఎగ్జిబిషన్**

**విజేతలకు ప్రశంస పత్రాలు అందించిన కలెక్టర్**




ఖమ్మం, డిసెంబర్ 21, ప్రభాతవార్త: అపజయాలను గుణపాఠంగా మల్చుకొని విజయాలకు సోపానంగా ఎదగాలనికలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బ ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాలలో గత రెండు రోజులుగా జరిగిన సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ ముగింపు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... అనేక అపజయాలనుంచి గుణపాఠం నేర్చుకుని రైట్ సోదరులు విమానాన్ని కనిపెట్టారని, అదేవిధంగా మన ఇస్రో ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ కూడా రెండు అపజయాల తర్వాత మాత్రమే చంద్రయాం 3 తో సక్సెస్ అయి చంద్రునిపై మన రోవర్ని దింపగలిగామని వివరించారు. అదేవిధంగా స్థానికంగా లభించే పరిసరాల నుంచి ప్రపంచం మానవాళిని రక్షి ంచే పెన్సిలిన్ తయారుచేసిన అలెగ్జాండర్ ఫ్లెమింగ్ గురించి వివరిస్తూ పిల్లలు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్య పరిష్కారాల దిశగా వారి ఆవిష్కరణలు ఉండాలని సూచించారు. 900 మంది విద్యార్థులతో ఎగ్జిక్యూటివ్ ప్రదర్శించిన ప్రాజెక్టులను పదిహేను వేల మందికి పైగా విద్యార్థులు వీక్షి ంచిన సైన్స్ ఫెయిర్ను అందించిన జిల్లా విద్యాశాఖను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

గత రెండు రోజులుగా జరుగుతున్న సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ ఘనంగా ముగిసింది. ఈ రెండు రోజులలో 743 మంది విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో తమ తమ ఎగ్జిబిట్లను ప్రదర్శించగా ,100 మంది విద్యార్థులు ఇన్స్పైర్లు తమ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు .అదేవిధంగా పి ఎం పాఠశాలల నుంచి 45 మంది విద్యార్థులు తమ ఎగ్జిబిట్లను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రోబోటిక్స్ అనే అంశంలో ప్రదర్శించారు. వీరిలో ప్రతి థీమ్ నుండి సీనియర్ విభాగంలో మొదటి బహుమతి పొందిన వారు, జూనియర్ విభాగంలో మొదటి బహుమతి పొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటార అని జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని తెలిపారు. సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ ఎగ్జిబిషన్లో సందర్శించిన వైరా శాసనసభ సభ్యులు రాందాస్ మాలోత్ . సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. అనేక ప్రదర్శనలు తిలకించి వారు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విజేతలకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ మొమెంటో, ప్రశంసా పత్రంతో పాటు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్ర మంలో సెక్టోరియల్ అధికారుల బృందం 16 కమిటీలకు చెందిన కన్వీనర్లు కో కన్వీనర్లు బాధ్యులు డైట్ విద్యార్థులు కాలేజీ విద్యార్థులు, 900 మంది గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

# నేడు మాక్ డ్రిల్ను ప్రయోగాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం డిసెంబర్ 21, ప్రభాతవార్త: ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై నేడు (డిసెంబర్ 22న) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కేంద్రంలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై ఆదివారం అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. విపత్తులు సంభవించిన సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సి న తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంచేందుకు వీలుగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాలనుసారం మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలోని 2 ప్రదేశాలలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని, ఖమ్మం బొక్కలగడ్డ ప్రాంత ప్రజలను రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించడం, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గ్రౌండ్ ఫ్లోర్ పేషెంట్లను టాప్ ఫ్లోర్ కు తరలించడం మాక్ ఎక్సర్సైజ్ గా చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో లైవ్ స్ట్రీమింగ్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మాక్ డ్రిల్ లో భాగంగా వరదల కారణంగా బొక్కల గడ్డ మునిగిపోతుందని ఉదయం 9 గంటలకు సమాచారం జిల్లా కంట్రోల్ రూమ్ కు అందుతుందని, ఆ సమాచారం రాగానే ఏ శాఖలను అలర్ట్ చేయాలి, క్షేత్రస్థాయిలో ఫీల్డ్ లెవెల్ సహాయం వెంటనే ఎలా అందించాలి, ప్రజలను ఎలా త్వరగా ఖాళీ చేయించాలి వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మాక్ ఎక్సర్ సైజ్ లో భాగంగా విపత్తులు సంభవించినప్పుడు అందు బాటులో ఉన్న వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాం తాల ప్రజలను సురక్షి త ప్రదేశాలకు తరలింపు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, లో లెవెల్ వంతె నలు, కాజ్ వేల గుండా రాకపోకల నిషేధం, అంబులెన్స్, లైఫ్ బోట్లు, లైఫ్ జాకెట్లు, అందు బాటులో ఉండటం, రెస్క్యూ టీం, మెడికల్ టీం ఏర్పాటు చేయాలని అన్నారు.మైక్ సెట్ లతో వరదపై అనౌన్స్ మెంట్ చేయడం, డ్రోన్స్ ద్వారా పరిశీలన, సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టేవిధంగా మాక్ డ్రిల్ ఉండాలని అన్నారు. విపత్తుల సమయంలో స్విమ్మర్స్ వినియోగం, వృద్ధులను, దివ్యాం గులను వాలంటీర్ల సహాయంతో తరలిస్తున్నట్లు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మాక్ ఎక్సర్ సైజ్ లో భాగంగా 40 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిం చాలని, కొంత మంది ఎత్తైన బిల్డింగ్ లకు తరలింపు, మరికొంత మందిని పునరావాస కేంద్రం రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసి, అక్కడ ప్రజలకు ఆహారం, త్రాగునీరు, లాకర్స్, టాయిలెట్స్ వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పశువుల తరలింపు గల అవకాశాలు పరిశీలించాలని అన్నారు. విపత్తుల సందర్భంగా కమ్యూనికేషన్, సెల్ ఫోన్ సిగ్నల్ కట్ అవుతుందని, ప్రత్యామ్నాయ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు మాక్ ఎక్సర్ సైజ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. మాకు ఎక్సర్సైజ్ నిర్వహించడం వల్ల విపత్తులను ఎదుర్కొనే విషయంలో ఏ మేరకు సన్నద్ధత కలిగి ఉన్నామని విషయం వెల్లడి అవుతుందని, ఎక్కడైనా లోటు పాట్లు ఉంటే వాటిని సరి చేసుకునేందుకు అవకాశం కలుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖ అధికారులు అందరూ సమర్థవంతంగా పనిచేసి మాక్ ఎక్సర్సైజ్ ను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకుబ్, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. డి. రామారావు, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రాం, పోలీసు, వైద్య, ఆరోగ్య, పశు సంవర్ధక శాఖ, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, డి.సి.ఎస్.ఓ, పి.డబ్ల్యు.డి., రవాణా, ఎస్డిఆర్ ఎఫ్., రెవెన్యూ, డి.ఆర్.డి.ఓ., మునిసిపల్ శాఖలకు సంబం ధించిన అధికారులు, మున్సిపల్ కమీషనర్, తహసీల్దార్లు, పాల్గొన్నారు.



## క్రీడాకారుల విజయాలు జిల్లాకు గర్వకారణం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

పాల్వంచ టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: క్రీడాకారులు సాధించిన పథకాలు విజయాలు జిల్లాకు గర్వకారణంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇటీవల కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాంపియ న్షిప్లో ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన జిల్లా క్రీడాకారులను ఘనంగా అభినందించారు. పాల్వంచ మినీ స్టేడియంలో నిరంతరం సాధన చేస్తూ చాంపియన్షిప్ స్థాయి విజయాలు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈచాంపియన్షిప్లో ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయాలు సాధించడం ప్రత్యేకంగా హర్షణీయమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ శ్వేతతో పాటు విజయం సాధించిన విద్యార్థినులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అథ్లెటిక్స్లో క్రీడాకారులను శిక్షణనిచ్చి తీర్చిదిద్దుతున్న అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర, సెక్రటరీ మహీధర్లకు కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గిరిజన విద్యార్థినుల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీస్తూ వారికి సరైన మార్గనిర్దేశం అందిస్తున్న అధ్యాపకులు, అధికారుల కృషి ప్రశంసనీయమని ఆయన అన్నారు. వారి నిరంతర కృషి ఫలితంగానే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, విశ్వవిద్యాలయ స్థాయిలో క్రీడాకారులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఎస్జీఎఫ్ టెన్నిస్ రాష్ట్రస్థాయి మీట్లో పాల్గొన్న క్రీడాకారులను కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చూపించడం భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలకు దారితీస్తుందని అన్నారు. టెన్నిస్ సీనియర్ ప్లేయర్ అన్నం వెంకటేశ్వర్లు జాతీయ స్థాయి టోర్నమెంట్లో విజయం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణమని పేర్కొంటూ కలెక్టర్ ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ విజయం యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, క్రీడల్లో ప్రతిభ కనబరిచే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర సదస్సు విజయవంతం

**ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భానుప్రియ**

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ఈనెల 20వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఇండియాన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) రాష్ట్ర 5వ సదస్సును విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, న్యాయవాది భానుప్రియ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం కొత్తగూడెం కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఐ.ఎల్.పీ.ఏ న్యాయవాదుల సదస్సుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లాలోని న్యాయమూర్తులు, 33జిల్లాల న్యాయవాదులు వందలాదిగా హాజరై సదస్సును జయప్రదం చేశారని, సదస్సు నిర్వహింపుటకు సహకరించిన కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణకు, న్యాయవాదులకు, మీడియా ప్రతినిధులకు ధ్యాన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లాలో బలోపేతం చేయుటకు కృషి చేస్తామని,అసలు అంబేద్కర్ ఏం చెప్పాడు ? ఆయన దేశానికి ఏం చేశాడు ? నేటి పాలకులు ఏం చేస్తున్నారు అని నేటితరం యువత చర్చించుకోవాల్సిన అవసరం ఉందని,అంబేద్కర్ అనగానే రాజ్యాంగం రాశాడు. రిజర్వేషన్లు ఇచ్చాడనే ఒక పరిమిత అర్థంలో చూస్తున్నారని అలా కాకుండా అంబేద్కర్ అంటరానితనం,కులవివక్షపై అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ ఇంటికి రాజ్యాంగ పుస్తకాలు అందించాలని నిర్ణయించుకున్నామని త్వరలో ఈకార్యక్రమం ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ న్యాయవాదులు గోపికృష్ణ, యెర్రా కామేష్, సాదిక్ పాషా, అంబటి రమేష్, మారపాక రమేష్ కుమార్, వడ్లకొండ హరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విప్పలమడక సర్పంచి మేడా హేమీమా చక్రపాణి ప్రమాణ స్వీకారం

**వైరా రూరల్ డిసెంబర్ 21 (ప్రభాతవార్త )**

వైరామండలంలోని విప్పలమడక గ్రామ పంచాయితీ ప్రజలందరికీ నమస్కారం. నేను మీ మేడా హేమీమా చక్రపాణి గ్రామ పంచాయితీ ప్రథమ పౌరురాలిగా నాకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈరోజు 22122025న సోమవారం సాయంత్రం 3.45 నిమిషాలకు విప్పలమడక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయితీ ప్రథమ పౌరురాలుగా ప్రమాణ స్వీకారం చేస్తున్నాను . ప్రియతమ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి



విక్రమార్క మరియు జిల్లా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సారధ్యంలో మన పంచాయతీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని అలాగే నాపై నమ్మకంతో నన్ను సర్పంచ్ గా గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామ పంచాయితీని అభివృద్ధి చేయటానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈరోజు జరగ బోయే ప్రమాణ స్వీకార మహోత్సవానికి పంచాయితీ ప్రజలు, గ్రామ పెద్దలు, అన్ని పార్టీల నేతలు, మిత్రులు శ్రేయోభిలాషులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేసి నన్ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.

# ముచ్చర్ల సర్పంచ్ లూసికి సన్మానం



**కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయ తీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ని బిఆర్ఎస్ నాయకులు ఆదివారం శాలు వా కప్పి ఘనంగా సన్మానించారు.లూసి నాలుగోసారి సర్పంచ్ గా ఎన్నిక కావడం తో ఆమెను సన్మానించారు.స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో మండల బిఆర్ఎస్ నాయకులు ఆదూరి ప్రసాద్,పాలె మధు,ధరావత్ నా గేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు అతిథులుగా హాజరుకావాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఆహ్వానం క్రీడాకారులు విరివిగా పాల్గొని మోడరన్ కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి నిర్వాహక కమిటీ చైర్మన్ అరెం రవి, ఈసం రంగారావు కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 26,27,28 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి మోడరన్ కబడ్డీ పోటీల ప్రారంభ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా హాజరుకా వాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ను మోడరన్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అరెం రవి,జిల్లా ప్రధాన కార్య దర్శి ఈసం రంగారావు ఆదివారం కలిసి ఆహ్వానించారు.సీనియర్ పురుషుల మో డరన్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.33 జిల్లాల నుండి పురుషుల జట్లు పాల్గొంటాయని,ఖమ్మం జిల్లా జట్టు ఎంపికలు ఈనెల 22 న నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎంపికలు కామేపల్లి జూనియర్ కళాశాల మైదానం లో జరుగుతాయని వారు వెల్లడించారు. క్రీడాకారులు,క్రీడా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవం తం చేయాలని వారు కోరారు.పోటీల విజ యవంతం కోరుతూ ప్రచార నిర్వహించారు.

# విద్యతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

**కారేపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త**

విద్యతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో టీజీ ఎంఆర్ఎఫ్ జూనియర్ కాలేజీ వైరా గర్ల్స్ వన్ నందు జోష్ స్త్రీ జోనల్ గేమ్స్ నిర్వహించారు. ఖో ఖో, వాలీబాల్, టెన్నికోట్ అథ్లెటిక్ పోటీల విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ ఎల్ సి .అరుణ లు మాట్లాడుతూవిద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలోకారేపల్లి సీఐ సాగర్ , ఎస్సై బైరు గోపి పంచాయతీ సెక్రటరీ కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపాల్ సావిత్రి ఖమ్మం గర్ల్స్ హై1 ప్రిన్సిపాల్ శైలజ మైనార్టీ జూనియర్ కళాశాల ఖమ్మం గర్ల్స్ 1 ప్రిన్సిపాల్ అఖిల ఖమ్మం గర్ల్స్ 2 ప్రిన్సిపల్ .సీతామహాలక్ష్మి కొత్తగూడెం స్కూల్ ప్రిన్సిపాల్



అర్పిన్, కళాశాల ప్రిన్సిపాల్ బిపాషాబూర్గంపాడు పాఠశాల ప్రిన్సిపాల్ గీత కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి , అశ్వరావు పేట పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సంగీత , ఆయా విద్య సంస్థల పీ ఈ టి లు, పీడీ లు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోట మైసమ్మ దేవస్థానం కు వెండి ఏక హారతి వితర ణ

**కారేపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త**



సింగరేణి మండల పరిధిలోని కోట మైసమ్మవారి దేవస్థానం ఉసిరికాయపల్లి గ్రామం నందు ఆదివారం అమ్మవారి భక్తుడైనపసుమర్తి నాగేశ్వరావు పద్మావతి దంపతుల చే వెండి ఏక హారతిని చైర్మన్ పట్టాభి రామారావు కు వితరణగా అందజేశారు. అమ్మవారికి ప్రతి ఆదివారం ఇచ్చే పంచహారతుల్లో ఒకటైన వెండి ఏక హారతి దేవస్థానానికి అందజేయడం పట్ల దాతను అభినందించారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె వేణుగోపాలచార్యులు ఆలయ అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ పేరు ను తొలగించి అవమానపరచడం అమా నుషం

**కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకంలో జాతిపిత మహాత్మా గాంధీ పేరును కేంద్రంలో మోడీ ప్రభుత్వం తొలగించి అవమానపరచటం అమాను షమని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిం జల నరసింహారెడ్డి అన్నారు.ఇల్లందు ఎ మ్మెల్యే కోరం కనకయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కామేపల్లి మండల కేంద్రంలో మహాత్మ గాంధీ విగ్ర హం వద్ద ఆదివారం నిరసన నిర్వహిం చిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసం గించారు.మహాత్మా గాంధీ పేరును తొల గించడం నరేంద్ర మోడీ,అమిత్ షా రాజ కీయ కుటిల మనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు.ఈ



కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనా రాయణ,మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగ న్నాథ్ రెడ్డి,రామకృష్ణాపురం సర్పంచ్ అ జ్మీర ద్వాలి,గోవింద్రాల సర్పంచ్ బానోత్ కమలా దేవయ్య,కామేపల్లి ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి,గోవింద్రాల ఉప సర్పం చ్ ఆలోతు తారా శివ,గ్రామ శాఖ అధ్యక్షు లు భూక్య సీతారాములు,ఇల్లందు మార్కె ట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బొడ్డు సునీత లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్,నాయకులు బండి నరసింహా రావు,యూత్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర శివ నాయక, పొట్ల శ్రీకాంత్,నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య,కొర్ర రాము లు, అలోతు లక్కు నాయక్,ఆలోత్ మో హన్, కమటం వెంకటేశ్వర్లు, మైనార్టీ నా యకులు ఎస్కే ఖాసిం,అజ్మీర రవి, హెచ్. బ్రహ్మం, కేశగాని శ్రీనివాస్ గౌడ్, మోసం యుగంధర్, నరసింహ చారి,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ సామాజిక సేవా కార్యక్రమాలు

**కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం మద్దులపల్లి ఊట వాగు ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేద ఆదివాసి కుటుంబాలకు కాయం రామకృ ష్ణ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఖమ్మం ఆధ్వర్యంలో ఆదివారం దుస్తులు,దుప్ప ట్లు, రగ్గులు, చీరలు పంపిణీ చేశారు. ఊటవాగు గ్రామాన్ని వారు సందర్శించి వాటిని పంపిణీ చేసి ఆదుకున్నారు. ఊటవాగు ప్రాంత నిరుపేద ఆదివాసీల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో అనే కసామాజిక సేవా కార్యక్రమాలను నిర్వ హించడం జరుగుతుందని ఆర్కే ఫౌండే షన్ ట్రస్ట్ చైర్మన్ దొడ్డ అరుణ ఈ సంద ర్భంగా స్పష్టం చేశారు.దుస్తులు, దుప్పట్లు, రగ్గులు, మహిళలకు చీరలను పంపిణీ చేసినందుకు ఆ ట్రస్ట్ కు ఊటవాగు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మద్దులపల్లి పంచాయ తీ సర్పంచ్ పడిగ నాగమణి,ఉప సర్పంచ్ గడ్డం. వెంకటేశ్వర్లు, సామ మోహన్ రెడ్డి, కాట్రాల రాంబాబు, కాలసాని వెంకట బిక్షం, ఆదివాసి వార్డు సభ్యులు వర్స. సీతారాములు,దుగ్గి అనంత రాములు, భవాని, గుమ్మడి అపర్ణ,పులసం శ్రీను, ఆదివాసి నాయకులు,యువకులు పాల్గొన్నారు.

# లకావత్ శ్రీనుకు వైద్య ఖర్చుల ని మిత్త రూ.81వేలు అందజేత

**కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం టేకుల తండా గ్రా మంలో ఆపదలో ఉన్న వారినీ ఆదు కొనుటకు గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న చేయూత సంఘం ద్వారా లకావత్ శ్రీను కు వైద్యం చేయించుటకు దాతల నుండి సేకరించిన 81,000 రూపాయలను ఆది వారం వారి కుటుంబానికి అందజేశారు. కిడ్నీలో వైద్యం కొరకు సహాయం అందిం చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజే శారు.కుటుంబ సభ్యులు జాగ్రత్తగా ఈ డ బ్బులను వినియోగించి శ్రీను కు పూర్తిస్థా యిలో చికిత్స చేయించాలని తిరిగి అతను స్వతహాగా తన పనులను తాను చేసుకుంటూ అందరితో కలిసి తిరగాలని సూచనలు చేస్తూ



కుటుంబీకులు శీను కు సమయానుకూలంగా మందులు,మంచి ఆహారం,వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా టెస్ట్ లకు తీసుకెళ్లాలని,మం చిగా చూసుకోవాలని సూచించడం జరిగి నది.ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ జరపల రెడ్డి, భీమ, బాబులాల్, శంకర్, ఉద్యోగులు హర్ష,శర్మన్,బాలాజీ, భీమా, నరేష్,ప్రసాద్ సపావట్ కిషన్, పావని, సుందర్ కుటుంబ సభ్యులు సక్రియ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పైనంపల్లి వద్ద చెక్ పోస్ట్ ను ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు

**నేలకొండపల్లి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**
పైనంపల్లి గ్రామ సమీపం లోని టోల్ గేట్ దగ్గర చెక్ పోస్ట్ ను ఆదివారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల



సీతారాములు ప్రారంభించారు. అనంతరం, చెక్ పోస్ట్ వద్ద మొక్కను ఆయన నాటారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ ఆదాయం పెంపుదల చేసే విధంగా మార్కెట్ సిబ్బంది పని చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఏ.పంతులు, గ్రేడ్ 3 కార్యదర్శి వి.నాగేశ్వరి, సూపర్ వైజర్ జి. భాస్కర్, జూనియర్ సూపర్ వైజర్ ఈ.పవన్ కుమార్, మార్కెట్ కమిటీ సిబ్బంది, పైనంపల్లి పిఏసిఎస్ మాజీ చైర్మన్ నల్లని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు

**నేలకొండపల్లి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం నేలకొండపల్లి మండలం నందు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నేలకొండపల్లి నందు జగన్ అభిమాన సంఘం జిల్లా నాయకులు తిరువాయిపాటి వెంకటేశ్వర్లు, చిదుముల జానారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.



తొలుత కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. పట్టణంలో బాణాసంచాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అల్పాహారం ను పంపిణీ చేశారు. జై జగన్ అంటూ అభిమానులు నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో వైయస్ జగన్ అభిమాన సంఘం నాయకులు పసుపులేటి సైదులు, కిషోర్, శ్రీను, ఆజయ్ తదితరులు పాల్గొన్నారు. నాచేపల్లికి చెందిన వీరాభిమాని కాకమాను మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో హస్పిటల్ లో రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలపంగు బాబురావు పాల్గొన్నారు. మండల ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల జేఏసీ అధ్యక్షుడు పసుపులేటి వెంకట చలమయ్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండ్రాజుపల్లిలో తోళ్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. టపాసులు కాల్చి కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోళ్ల శ్రీను, పల్లెపంగు నాగరాజు, గాంధీ, సాయి, నరేష్, ఉపేందర్, త్రివేణ్, ప్రదీప్, వెంకటేష్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను మానుకోండి.

### కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు...

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 21(ప్రభాత వార్త)**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మహాత్మ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేయటం!!జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ..భారతదేశంలో అనేక సంవత్సరాలుగా వ్యవసాయ కూలీలు పోరాడి సాధించుకున్నటువంటి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (కనీసం వంద రోజులు) కూలీలకు ఉపాధి కలిగించే ఎన్ని లోపాలు( ఉన్నప్పటికీ) నేడు బిజెపి ప్రభుత్వం ఈ పథకానికి చేర్పులు మార్పులు పేరుతో బిల్లును తీసుకొచ్చింది. సవరణలు, సంస్కరణల పేరుతో




ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే దుర్మార్గానికి పూనుకుంటుందనీ, క్రమంగా బడ్జెట్లలో కూడా ఈ పథకానికి నిధులు తగ్గిస్తూ వస్తుంది, నేడు ఉపాధి హామీ పనులకు కేంద్ర ప్రభుత్వమే 90!! నిధులు ఇచ్చేది నేడు దాన్ని 60 శాతానికి కుదించి మార్పులు చేస్తున్నారు మిగతా 40 శాతం రాష్ట్రాలు భరించే విధంగా ప్లాన్ వేసి రాష్ట్రాలను కంట్రోల్లో పెట్టుకోవాలని చూస్తుందని, రాష్ట్రాలను లాగడం అంటేనే ఈ పథకం ఎడల కేంద్ర ప్రభుత్వం తన దురుద్దేశాన్ని!!!తెలియజేస్తుంది,,గ్రామాల్లో ఏ పని చేయాలి నిధులకు సంబంధించిన విషయం, గ్రామ పంచాయతీలకు అధికారం ఉండేది ఇప్పుడు దాన్ని తొలగించి కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంచుకుంటుందని, పేరుకి 125, రోజులు పని దినాలు పెంచుతూ, బడ్జెట్లో మాత్రం కోతలు విధిస్తుందని కేంద్రం, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను దిగదర్చే చర్యలకు పూనుకుంటుంది రాష్ట్రాల నుండి కేంద్ర ప్రభుత్వానికి జీఎస్టీ పేరుతో లక్షల కోట్ల రూపాయలు తీసుకుంటూ, తిరిగి రాష్ట్రాలకు కేటాయించే దాంట్లో పక్షపాత వైఖరి దొంగ నీతిని పాటిస్తూ ఉంది తమకు అనుకూలమైన ప్రభుత్వాలు ఎడల సానుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పాలకపార్టీలు ఉన్న రాష్ట్రాలలో చట్టపరంగా వచ్చేనిధులు ఇవ్వకుండా అనేక ఆటంకాలు,కుంటి సాకులు చెబుతా ఉంది రాష్ట్రాలకు ఉన్న అధికారాలను కూడా క్రమంగా తగ్గిస్తూ తమ కంట్రోల్ కు తీసుకుంటుంది, వ్యవసాయ సీజన్లు లో ఉపాధి హామీ పనులను నిలుపుదల చేసే విషయాన్ని చట్ట రూపంగా తీసుకురావాల్సిన అవసరం లేదని, వ్యవసాయ సీజన్లు దేశవ్యాప్తంగా ఒకే రకంగా ఉండవు కేంద్ర ప్రభుత్వం క్రమంగా ఈ పథకాన్ని నిర్వీర్యం చేసుకుంటూ రద్దు చేసే కుట్ర చర్యలకు పూనుకుంటుంది ఈ చర్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమొక్రసీ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి మాజీ ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి,మాగి విజయ్, నందిపాటి వెంకన్న, నందిపాటి పుల్లయ్య, వొంగూరి రవి, నాగయ్య, లింగన్న, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు...

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 21(ప్రభాత వార్త)**
పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని సుబ్లేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు కీసర సంకీర్తన రెడ్డి ఆధ్వర్యంలో



హస్నాబాద్ గ్రామ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ కొవ్వూరి పద్మ,సతిరెడ్డి మరియు వార్డు మెంబర్లు ఆదివారం ఖమ్మం సాయిగణేష్ నగర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడుతూ..సర్పంచ్ ఎన్నికలలో ప్రతిపక్షంలో ఉన్నపటికీ బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండికూడా ఒక్కొక్క సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకోసం అష్టకష్టాలు పడ్డారని అన్నారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో కూడా బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాగి వెంకన్న,మోటపోతుల శ్రీను, కొవ్వూరి సందీప్ రెడ్డి, పల్లి వినోద్,పల్లి చిరంజీవి, పల్లి అశోక్ పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహారావును కలిసిన వార్డు మెంబర్లు

**కూసుమంచి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండలకేంద్రంలో సామాజిక బాధ్యతకలిగిన కేశిరాజు లక్ష్మీనరసింహారావును ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో మేజర్



పంచాయతీనుంచి వార్డు సభ్యులుగా ఎన్నికైన గుండా ఉపేందర్ రెడ్డి, అర్వపల్లి ఉపేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వార్డుసభ్యులు మాట్లాడుతూ గౌరవ సూచికంగా, మర్యాద పూర్వకంగానే కలవడం జరిగిందని, గ్రామాభివృద్ధికి కావల్సిన సహాలు, సూచనలు అందించాలని కోరినట్లు తెలిపారు. తమకు ఈ సందర్భంగా ఎంతో సమయం వెచ్చించి, వారి అమూల్యమైన సలహాలు, సూచలను అందజేసిన పెద్దలు నరసింహారావుకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మెట్టు వెంకటమ్మ దశదిన కర్మకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు...

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 21(ప్రభాత వార్త)**
మండల పరిధిలోని రాజారం గ్రామానికి చెందిన మెట్టు వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం!!వెంకట!!మ్మదశదిన కర్మకు బిఆర్ఎస్ నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులు మెట్టు వెంకన్న, భరత్, కుమార్ లను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కందాళ క్రాంతికుమార్, కొప్పుల ఉపేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు మెట్టు సునీల్ కుమార్, శ్రీ రంగం సతీష్ కుమార్, కొమ్ము ఐలయ్య, కొప్పుల రవీందర్ రెడ్డి, బాణాల వెంకట్ రెడ్డి, పేర్ల చిన్న నాగయ్య, నరేష్, బిక్షం రంగా పురం రవి, తిరుమల రెడ్డి రవి, దారావత్ శంకర్, కల్లేపల్లి మధు, మందుల యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆరెగూడెం సర్పంచ్ ను సన్మానించిన కేంద్ర మంత్రి

**నేలకొండపల్లి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**
ఆరెగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ వడ్డే విశాలను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సన్మానించారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ వడ్డే విశాల ఆధ్వర్యంలో వార్డు సభ్యులు ఆదివారం ఆంధ్రప్రదేశ్ లోని మంగళగిరి నందు కేంద్ర మంత్రి చంద్రశేఖర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వడ్డే విశాల తో పాటు వార్డు సభ్యులను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిన శేషగిరి, వార్డు సభ్యులు చారి, వడ్డే విజయ్, నవీన్, వినయ్, కోలేటి నాగేశ్వరరావు, చిగురుపాటి రామారావు, చిగురుపాటి మురళి, వడ్డే యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

